

హైదరాబాద్ వార్త

# బ్యాటరీ కేంద్రాలేవి..?

## నగరంలో 50వేలకు పైగా ఎలక్ట్రిక్ వాహనాలు

**రోడ్లపై విద్యుత్ వాహనాల పరుగులు**

**సరిపడా చార్జింగ్, బ్యాటరీ కేంద్రాలు లేక ఇక్కట్లు**

**పెట్రోల్, డీజిల్ చార్జీల పెంపుతో**

**ప్రత్యామ్నాయం వైపు వాహనదారులు**

పెట్రోల్, డీజిల్ ధరలు రోజురోజుకూ మరింత పెరుగుతుండటంతో వాహనదారులు దీనికి ప్రత్యామ్నాయంగా వచ్చిన విద్యుత్ వాహనాల వైపు దృష్టి సారిస్తున్నారు. సాధారణ వాహనంతో పోలిస్తే విద్యుత్ వాహనం ఖర్చు కొంత ఎక్కువే అయినప్పటికీ రోజువారి ఖర్చులు తగ్గించుకునే అవకాశం ఉండటంతో మెజార్టీ వాహనదారులు ఇటువైపు ఆలోచిస్తున్నారు. ఫలితంగా ఇప్పటికే నగరంలో 50వేలకు పైగా వాహనాలు వచ్చి చేరాయి. మొదట్లో కేవలం స్కూటర్లు మాత్రమే రోడ్లపై కనిపించగా.. ప్రస్తుతం అన్ని బ్రాండ్లకు సంబంధించిన కార్లు కూడా రోడ్లపై దూసుకుపోతున్నాయి.

హైదరాబాద్, మే 1 ప్రభాతవార్త : నగరంలో సుమారు 50 వేలకుపైగా ఎలక్ట్రిక్ వాహనాలు రోడ్డుపైకి వచ్చినా సరిపడా చార్జింగ్, బ్యాటరీ కేంద్రాలు లేక వాహనదారులు ఇబ్బందులకు గురవుతున్నారు. నగరంలో ఇప్పటి వరకు ఛార్జింగ్ కేంద్రాలు 49 మాత్రమే ఉన్నాయి. ఇక బ్యాటరీ మార్పిడి సెంటర్లు కేవలం 8 మాత్రమే ఉండడం గమనార్హం. ఢిల్లీలో విద్యుత్ వాహనాల ఛార్జింగ్ కోసం కేవలం రెండేళ్ల వ్యవధిలోనే 597 ఛార్జింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసింది. అంతేకాదు ఈజెడ్ యాప్‌ను, బెంగళూరులో ఈవి మిత్ర యాప్‌లను అందుబాటులోకి తెచ్చింది. ఈ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకుంటే చార్జింగ్ కేంద్రాలు, బ్యాటరీ మార్పిడి సెంటర్ల వివరాలు తెలుసుకునే అవకాశం ఉంది. కానీ నగరంలో ఇప్పటి వరకు ఈ దిశగా అడుగులు వేయడం లేదు. అంతేకాదు నగరంలో వాహనాల నిష్పత్తి మేరకు నగరంలో ఛార్జింగ్ కేంద్రాలు, బ్యాటరీ మార్పిడి స్టేషన్లు లేకపోవడం ఇబ్బందిగా మారింది.



రెండేళ్ల క్రితం టిఎస్ రెడ్‌కో ఎనర్జీ స్టోరేజ్ పేరుతో ఒక విధానం రూపొందించింది. డీజిల్, పెట్రోల్ ఎంత సులభంగా లభిస్తుందో అంతే సులభంగా ఛార్జింగ్ స్టేషన్లు అందు బాటులోకి తీసుకురా నున్నట్లు ప్రకటించింది. కానీ ఇప్పటికీ ఆ మేరకు ఏర్పాట్లు చేయకపోవడంతో ఎలక్ట్రిక్ బైక్‌లు, కార్లు కొనుగోలు చేస్తున్న వాహనదారులకు ఇబ్బందులు తప్పడం లేదు. పొరపాటున ఛార్జింగ్ అయిపోయి బండి రోడ్డు మధ్యలో ఆగిపోతే.. ఇతర వాహనాల సహాయంతో వాటిని ఇంటి వరకు తోసుకొని వెళ్లాల్సి వస్తోంది.

గ్రేటర్ పరిధిలో మొత్తం 75 లక్షల వాహనాలు ఉన్నట్లు అంచనా. వీటిలో 70 శాతం ద్విచక్రవాహనాలు, 19 శాతం కార్లు, 11 శాతం ఇతర వాహనాలు ఉన్నాయని రవాణా శాఖ అధికారులు పేర్కొంటున్నారు. ఈ వాహనాలకు ప్రతి ఏటా పెట్రోల్, డీజిల్‌పై పెద్దఎత్తున ఖర్చు చేస్తున్నారు. మనకు అయిల్ ఎగుమతి చేస్తున్న దేశాల్లో యుద్ధం, ఇతర విపత్తులతో పెద్దఎత్తున సంక్షోభం తలెత్తుతోంది. నగరంలోని వాహనదారులు ఇలాంటి విపత్కర పరిస్థితులను సైతం తట్టుకుని నిలబడేందుకు టీఎస్ రెడ్‌కో, జిహెచ్‌ఎంసి సంయుక్తంగా నగరంలో 300 ఈవీ చార్జింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయాలని నిర్ణయించి ఇప్పటి వరకు 24 మాత్రమే అందుబాటులోకి తెచ్చారు. వీటిలో కొన్ని పనిచేయడం లేదు. కిలోవాట్ ఫర్ అవర్‌కు రూ.18 వసూలు చేయాలని నర్ణియించారు. అపార్టుమెంట్లలో ఉంటున్న వారు ఎలక్ట్రిక్ వామనాలు కొనుగోలు చేయాలని ఆశించినా.. ఇంట్లో ఛార్జింగ్ పాయింట్‌కు అవకాశం లేకపోవడంతో వారు ఇందుకు వెనుకాడుతున్నారు. అదే రోడ్లు, సైడ్ పెట్రోల్ బంకులు, మెట్రో స్టేషన్ల వద్ద మరిన్ని ఛార్జింగ్ పాయింట్లు ఏర్పాటు చేసి వటిని ఆన్‌లైన్‌లో అనుసంధానిస్తే మరింత ప్రయోజనం చేకూరుతుంది.

## విద్యుదాఘాతంతో గ్రేహౌండ్స్ కానిస్టేబుల్ మృతి



హైదరాబాద్, మే 1 ప్రభాత వార్త : విద్యు దాఘాతంతో గ్రేహౌండ్స్ కానిస్టేబుల్ మృతి చెందాడు. జూబ్లీ హిల్స్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మహ బూబా బాద్ జిల్లా గంగా రాం మండలం పుట్టల భూపతి గ్రామానికి చెందిన సోలెం వీరస్వామి (45) గండిపేట గ్రేహౌండ్స్‌లో కానిస్టేబుల్‌గా పనిచేస్తూ అదే ప్రాంతంలో నివసిస్తున్నారు. ఆదివారం రాత్రి యూసుఫ్ గూడలోని మొదటి పటాలంలో ఉన్న సోదరుడిని కలవడానికి వచ్చి రాత్రి 10 గంటలకు ద్విచక్ర వాహనంపై తిరిగి ఇంటికి బయలు దేరాడు. జూబ్లీహిల్స్ రోడ్ నెంబర్1 నుంచి ఎన్టీఆర్ భవన్ వైపు వెళ్లే దారిలో ఫ్రీలెఫ్ట్ వద్ద వాహనం అదుపుతప్పి పక్కనే ఉన్న కరెంటు స్తంభాన్ని తాకాడు. వర్షంతో స్తంభానికి కరెంటు సరఫరా జరిగి విద్యుదాఘాతానికి గురై అపస్మారక స్థితిలోకి చేరాడు. స్థానికుల సమాచారంతో పోలీసు వచ్చి అపోలో ఆసుపత్రికి తరలించారు. అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు.

## కెసిఆర్ చిత్రపటానికి పాలాభిషేకం



**ఎంజె మార్కెట్ చౌరస్తా వద్ద సిఎం చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న గోషామహల్ నియోజకవర్గం బిఆర్‌ఎస్‌ప్రతినిధులు**

గోషామహల్, మే1 ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన గొప్ప నాయకుడు, ముఖ్యమంత్రి కెసిఆర్ అని గోషామహల్ నియోజకవర్గం బిఆర్‌ఎస్ ఇన్‌చార్జ్ నందకిషోర్ వ్యాస్ బిలాల్‌అన్నారు.తెలంగాణ సచివాలయానికి భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ బిఆర్.అంబేద్కర్ పేరు పెట్టిన సందర్భంగా సోమవారం గోషామహల్ నియోజకవర్గం బిఆర్‌ఎస్ ఆద్వర్యంలో ఎంజెమార్కెట్ చౌరస్తా వద్ద ముఖ్యమంత్రి కెసిఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు.ఈకార్యక్రమంలో బిఆర్‌ఎస్ నాయకులు మాజీ కార్పొరేటర్ పి.మమత సంతోష్‌గుప్త,సెట్విన్‌మాజీడైరెక్టర్ ఎస్.ధన్‌రాజ్‌మాదిగ, ఆలపురుషోత్తం, పి.సంతోష్‌గుప్త,శాంతిదేవి, మేడికుమార్,శంకర్, భజన్, నరేష్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



## సెల్ఫీ విత్ సెక్రెటేరియట్

ధవళకాంతుల్లో ధగ ధగ మెరిసిపోతున్న "డాక్టర్ బిఆర్ అంబేద్కర్ సచివాలయం" భవనం నగరవాసులను ఎంతగానో ఆకట్టుకుంటుంది. ఆధునిక హంగులతో అద్భుతంగా నిర్మించిన పరిపాలనా సౌధం అందాలకు ముగ్ధులైన వారు ఇక్కడ సెల్ఫీలు దిగుతున్నారు. ఓవైపు ట్యాంక్‌బండ్.. మరోవైపు అమరుల త్యాగాలను స్మరిస్తూ వెలుగులు విరజిమ్మే స్మారక స్థూపం.. ఇంకోవైపు దేశానికే దిశానిర్దేశం చేస్తున్నట్లుగా ఉండే అత్యంత ఎత్తైన అంబేద్కర్ విగ్రహం.. హుస్సేన్ సాగర్ బోటింగ్..లుంబినిపార్కు, ఎన్టీఆర్ పార్కు, బిర్లా మందిర్.. ఇలా ఒకేచోట కళ్లు చెదిరిపోయే అందాలను వీక్షిస్తూ సెల్ఫీలు దిగుతున్నవారి తాకిడి పెరుగుతోంది.

## హుస్సేన్ సాగర్ జలాల్లో యువతి మృతదేహం



**గుర్తు తెలియని యువతి మృతదేహం**

బేగంపేట మే 1, ప్రభాతవార్త : హుస్సేన్ సాగర్ జలాల్లో ఓ యువతి మృతదేహం తేలి యాడుతున్న సమాచారం రాంగోపాల్‌పేట పోలీసులకు అందింది.పోలీసుల కథనం మేరకు వివరాలిలా ఉన్నాయి. రాంగోపాల్‌పేట పోలీస్‌స్టేషన్‌లో విధులు నిర్వర్తిస్తున్న కె.బలరాం నాయక్ సోమవారం హోంగార్డు ఇమాంభాషా కలిసి ఉదయం బీసీ 3లో విధులు నిర్వర్తిస్తున్నా డు. ఉదయం అతనికి హుస్సేన్ సాగర్ జలాల్లో పీపుల్స్‌ప్లాజా సమీపంలోని ఓ డైరీ బూత్ పక్కనే నీటిలో యువతి మృతదేహం ఉన్నట్లు సమాచారం ఇచ్చారు. వెంటనే ఆప్రాంతానికి చేరుకుని పరిశీలించగా ఆ యువతి ఎవరో స్థానికంగా ఉన్న వారు గుర్తించలేదన్నారు. ఈ విషయాన్ని ముందుగా రాంగోపాల్‌పేట పోలీస్‌స్టేషన్‌కు తెలియజేయడంతో ఇన్స్‌పెక్టర్ లింగేశ్వర్ సూచనల మేరకు డిఆర్‌ఎఫ్ సిబ్బందికి సమాచారం ఇచ్చాడన్నారు. యువతి మృతదేహాన్ని ఒడ్డుకు తీసుకువచ్చారు. అయితే యువతి ఎవరు ఇక్కడికి ఎలా వచ్చింది అన్న విషయాలు తెలియలేదు. స్థానికంగా విచారించగా ఆ యువతి ఎవరో తెలియకపోవడంతో అంబులెన్స్‌లో గాంధీ మార్చురీకి తరలించారు. యువతి 25సంవత్సరాల వయసు కలిగి ఉంటుందని, ఎత్తు 5.4 అడుగులు, కళ్లు తెరిచి ఉందని, నల్లని పెద్ద వెంట్రుకలు ఉన్నాయని, క్రీంకలర్ టాప్, రెడ్‌కలర్ ఫ్యాంటు వసుకుని ఉందన్నారు. యువతిని గుర్తించిన వారు రాంగోపాల్‌పేట పోలీస్‌స్టేషన్‌లో సంప్రదించాలని రాంగోపాల్‌పేట పోలీసులు తెలియజేసారు.





## నడి వేసవిలో ఉరుములు.. మెరుపులు

### నగరవాసులను వణికిస్తున్న వరుణుడి ఉగ్రరూపం



హైదరాబాద్, మే 1 ప్రభాతవార్త నడి వేసవి.. వర్షాకాలాన్ని తలపిస్తూ ఉరుములు, మెరుపులతో పాటు ఈదురుగాలులు నగరవాసులను భయపెడుతున్నాయి. ఆదివారం రాత్రి మిన్ను విరిగి నేతలపై పడినట్లుగా వరుణుడు ఉగ్రరూపం దాల్చాడు. రాత్రి 12 గంటల తర్వాత కూడా వర్ష బీభత్సం కొనసాగింది. ఉరుములు, మెరుపులతో వరుణుడు దంచికొట్టాడు. దీంతో నగరం జలసంద్రంగా మారింది. రోడ్లపై వరద పొంగిపొర్లింది. జూబ్లీహిల్స్, మాదాపూర్, లింగంపల్లి, కెపిహెచ్‌బి, కూకట్‌పల్లి, మోతినగర్, ఎర్రగడ్డ, సనత్‌నగర్, అమీర్‌పే ట్, పంజాగుట్ట, యూసుఫ్‌గూడ, సోమాజిగూడ, ట్యాంక్‌బండ్, నాంపల్లి, కోఠి, మోజాంజాహి మార్కెట్, తార్నాక, హబ్సిగూడ, నాచారం, మల్లాపూర్, అంబర్‌పేట, కాచిగూడ, గోల్నాక, నల్లకుంట, విద్యానగర్, దిల్‌సుఖ్‌నగర్, ఎల్బీనగర్, వనస్థలిపురం, సికింద్రబాద్, బోడుప్పల్ తదితర ప్రాంతాల్లో భారీ వర్షం పడింది. లోతట్టు రహదారులపై మోకాళ్ల లోతులో వరద పారింది.రోడ్లపై పెద్దఎత్తున వరద పొంగి పొర్లడంతో ద్విచక్ర వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. గాలులకు రాత్రివేళ విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. ఖైరతాబాద్ రైల్వే స్టేషన్ వద్ద మోకాళ్లలోతులో వరద నిలిచిపో యింది. షేక్‌పేట, ఒయు కాలనీలో ద్విచక్ర వాహనాలు వరదలో మునిగిపోయాయి. భారీ గాలులు మెట్రో నెట్‌వర్క్‌ను వణికించాయి. ట్రాక్ కనిపించకపోవడంతో రైళ్ల వేగాన్ని తగ్గించారు. ఖైతరాబాద్-పంజాగుట్ట మార్గంలో మెట్రో రైళ్లు నెమ్మదిగా వెళ్లాయి. వర్షం వెలిసిన తర్వాత సేవలు సాధారణ స్థాయికి చేరుకున్నాయి. అమీర్‌పేట, పంజాగుట్ట, గచ్చిమౌలి ప్రాంతాల్లో ట్రాఫిక్ భారీగా స్తంభించింది.

## కరుడుగట్టిన నేరస్తులను అదుపులోకి తీసుకున్న పోలీసులు

**కంట్రిమేడ్ పిస్టల్, 13రౌండ్ల బుల్లెట్లు, రెండు సెల్‌ఫోన్లు స్వాధీనం**



**స్వాధీనం చేసుకున్న పిస్టల్, బుల్లెట్లతో పోలీసులు**

దుండిగల్, మే 1 ప్రభాతవార్త: కరుడుగట్టిన నేరస్తుడు ఎం.డి.ముజాహిద్ నేరాలు రోజు రోజుకు పెరిగిపోతోంది. గత సంవత్సరం మాదాపూర్ కాల్పుల కేసులో కలకలం ఒకరి మరణానికి కారణమైన ఎం.డి.ముజాహిద్ దుండిగల్ ప్రాంతానికి చెందిన పాత నేరస్తుడు, అదే కేసులో శిక్షను అనుభవిస్తున్న బీహార్ తన్ను కుమార్ 3నెలల పాటు శిక్షను అనుభవించి బెయిల్‌పై బయటకు వచ్చాడు. ముజాహిద్‌తన స్నేహితుడైన బీహార్ తన్ను కుమార్ ద్వారా ఇటీవలే కంట్రిమేడ్ పిస్టల్, 13రౌండ్ల బుల్లెట్లను తెప్పి ంచి తన నేర సామ్రాజ్యాన్ని విస్తరించుకుంటున్నాడు. విశ్వసనీయ సమాచారం మేరకు దుండిగల్ పోలీసులు ముజాహిద్ ఇంట్లో సోదాలు నిర్వహించి ఒక కంట్రిమేడ్ పిస్టల్, 13రౌండ్ల బుల్లెట్లు, రెండు సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. పిస్టల్ కొనుగోలు కేసులో మొదటి నేరస్తుడు ఎం.డి.ముజాహిద్ రియల్ ఎస్టేట్ వ్యాపారం చేసుకుంటూ బెదిరింపులకు పాల్పడుతూ అక్రమంగా సంపాదిస్తూ కరుడుగట్టిన పాతనేరస్తుడు. ఇతనిపై దుండిగల్, కూకట్‌పల్లి, మాదాపూర్ పోలీస్ స్టేషన్ల పరిధిలో పలు సెక్షన్ల కింద కేసులు నమోదయ్యాయని పోలీస్ అధికారులు తెలిపారు.

## మోడీ కార్మికులను బానిసలుగా మార్చే కోడ్‌లను తీసుకవచ్చారు

### 4 కోడ్‌లు రద్దు చేసేంతవరకు సమరశీల పోరాటాలు నిర్వహించాలి: సిపిఐ





**ర్యాలీ నిర్వహిస్తున్న ఎఐటియుసి నాయకులు, కార్మికులు**

సైఫాబాద్, మే 1 ప్రభాతవార్త: దేశవ్యాప్తంగా లక్షలాది మంది కార్మికులు పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను ప్రధాని నరేంద్రమోదీ రద్దు చేసి శ్రామిక వర్గాన్ని బానిసలుగా మార్చేందుకు నాలుగు కోడ్‌లను తీసుకువచ్చారని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు, ఎఐటియుసి కార్మిక నేత వి.ఎస్.బోస్ ఆరోపించారు. ఆ నాలుగు కోడ్‌లు రద్దు చేసేంతవరకు కార్మిక లోకం సమరశీల పోరాటాలను నిర్వహించాలని పిలుపునిచ్చారు. 137వ అంతర్జాతీయ కార్మిక దినోత్సవం మే-డేని పురస్కరించకుని ఎఐటియుసి హైదరాబాద్ జిల్లా సమితి ఆధ్వర్యంలో సోమవారం వందలాది మంది కార్మికులు సత్యనారాయణరెడ్డి భవన్ నుంచి నారాయణగూడలోని శ్రీవెంకటేశ్వర కమ్యూనిటిహాల్ వరకు నిర్వహించిన ర్యాలీ అనంతరం జరిగిన బహిరంగ సభలో ఆయన ప్రసంగించారు. అంతకు ముందు బోస్ ఎఐటియుసి భవన్ ఎదుట అరుణపతాకాన్ని ఆవిష్కరించి ర్యాలీని ప్రారంభించారు. మే-డే ప్రపంచంలోనే ఒక చారిత్రాత్మకమైన దినమని చికాగో నగరంలో 8 గంటల పనిదినం కోసం జరిగిన ఉద్యమంలో కొంత మంది కార్మికుల రక్త తర్పణం చేశారని కేవలం తమ దేశానికే కాకుండా ప్రపంచానికి వెలుగును అందించారని, ప్రపంచీకరణ, ప్రైవేటికరణ, సరళీకరణ విధానాలకు కట్టుబడిని కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కార్పోరేట్ సంస్థలకు దేశ సంపదను దోచిపెడుతున్నదని ఆరోపించారు. ఎఐటియుసి తెలంగాణ రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి ఎం.నర్సింహ మాట్లాడుతూ కార్మకుల శ్రమదోపిడిని నిరసిస్తూ ప్రపంచ వ్యాప్తంగా కార్మికుల్లో స్ఫూర్తిని రగిలించిన తొలి అడుగు మేడే అని గుర్తు చేశారు. బిజెపి కార్మిక వ్యతిరేక విధానాలను అవలంభిస్తూ వికృతమైన నల్లచట్టాలను కార్మికులపైన, ప్రజలపైన బలవంతంగా ప్రయోగిస్తున్నదని ధ్వజమెత్తారు. ఈ సభకు ఎఐటియుసి హైదరాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి కమతం యాదగిరి అధ్యక్షత వహించగా, ఉప ప్రధాన కార్యదర్శి బోడ్డుపల్లి కిషన్, శ్రామిక మహిళా ఫోరం రాష్ట్ర కన్వీనర్ పి.ప్రేమ్‌పావని, సిపిఐ హైదరాబాద్ జిల్లా కార్యదర్శి ఎస్.ఛాయాదేవి, నాయకులు పి.వెంకటయ్య, చెట్టుకింద శ్రీనివాస్, రమేష్, హసీనాబేగం, బి.వెంకటస్వామి, లక్ష్మి తదిరులు పాల్గొన్నారు.

## మౌనిక మృతి మనసు కలచి వేసింది

### ఆ కుటుంబానికి బాసటగా నిలుస్తాం: మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్



**మౌనిక కుటుంబానికి ఐదు లక్షల రూపాయల చెక్కును అందిస్తున్న మంత్రి తలసాని**

బేగంపేట మే 1, ప్రభాతవార్త : చిన్నారి మౌనిక మృతి తన మనసును తీవ్రంగా కలచి వేసిందని మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. ఈ ఘటనపై ఆయన తీవ్ర విచారం వ్యక్తం చేసారు. గత నెల 29వ తేదీన సనత్‌నగర్ నియోజకవర్గం పరిధిలోని కళాసీగూడా నాలాలో పడి మరణించిన చిన్నారి మౌనిక కుటుంబానికి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు ఆదేశాల మేరకు ప్రభుత్వం మంజూరు చేసిన ఐదు లక్షల రూపాయల ఆర్థిక సహాయం చెక్కును మంత్రి తలసాని సోమవారం బాధిత కుటుంభ సభ్యులకు వారి నివాసానికి వెళ్లి అందజేసారు.తమ బిడ్డను తల్చుకుంటూ రోదిస్తున్న మౌనిక తల్లి దండ్రులు శ్రీనివాస్, రేణుకలను మంత్రి ఓదార్చారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఆభం శుభం తెలియని చిన్నారి మృతి ప్రతి ఒక్కరినీ ఎంతో కలచి వేసిందని చెప్పారు. ఎంత చేసినా చిన్నారి లేని లోటును ఆ కుటుంబానికి తీర్చలేనిదని పేర్కొన్నారు. నిరుపేదరికంలో ఉన్న మౌనిక కుటుంబం అవసరాలను తెల్సుకునివారి కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉండి ఆదుకుంటామని భరోసా ఇచ్చారు. మున్సిపల్ శాఖ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు ప్రత్యేక చొరవతో నగరంలో కోట్లాది రూపాయల వ్యయంతో అనేక అభివృద్ధి పనులు చేపట్టి ప్రజల సమస్యలు పరిష్కరిస్తున్నట్లు చెప్పారు. ఎన్నో సంవత్సరాలనుంచి ఉన్న వరద ముంపు సమస్య శాశ్వత పరిష్కారం కోసం సమగ్ర నాలా అభివృద్ధి కార్యక్రమం చేపట్టి నాలాలను పూర్తిస్థాయిలో అభివృద్ధి చేస్తున్నట్లు వివరించారు. ప్రభుత్వం చేపట్టిన చర్యల ఫలితంగానే పలు కాలనీలు, బస్తీలలో ప్రజలు ఎదు ర్కొంటున్న వరద సమస్యను పరిష్కరించినట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ మోతే శ్రీలతా శోభన్‌రెడ్డి, మాజీ కార్పొరేటర్ అత్తెల్లి అరుణా శ్రీనివాస్‌గౌడ్, జోనల్ కమిషనర్ శ్రీనివాసరెడ్డి, ఈఈ సుదర్శన్, స్థానిక నాయకులు ఆంజనేయులు, విజయ్, భాస్కర్, జగత్‌రావు ఉన్నారు.

## కార్యకర్తలు, ప్రజలే పార్టీకి నిజమైన ఆత్మీయులు

### డిప్యూటీ స్పీకర్ పద్మారావుగౌడ్.. తార్నాకలో కోలాహలంగా బీఆర్‌ఎస్ ఆత్మీయ సమ్మేళనం



**మాట్లాడుతున్న డిప్యూటీ స్పీకర్ పద్మారావు గౌడ్, వేదికపై డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్‌రెడ్డి, కార్పోరేటర్లు**

తార్నాక, మే 1 ప్రభాతవార్త: కార్యకర్తలు, ప్రజలే పార్టీకి నిజమైన ఆత్మీయులని డిప్యూటీ స్పీకర్ పద్మారావుగౌడ్ పేర్కొన్నారు. డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్‌రెడ్డి, బీఆర్‌ఎస్ కార్మిక విభాగం రాష్ట్ర రాష్ట్ర అధ్యక్షులు మోతె శోభన్ రెడ్డి ఆధ్వర్యంలో బీఆర్ఆర్‌ఎస్ పార్టీ ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం లాలాపేట్ నఫీజ్ గార్డెన్‌లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన డిప్యూటీ స్పీకర్ పద్మారావు గౌడ్ మాట్లాడుతూ అనునిత్యం నాయకులు, కార్యకర్తలు ప్రజలతో మాట్లాడి వారి సమస్యలపై మాట్లాడుతుండాలని సూచించారు. అన్ని విధాలుగా రాష్ట్రాభివృద్ధికి కృషి చేస్తున్న సీఎం కేసీఆర్ మరోసారి సీఎంను చేసేందుకు అందరు కలిసి కట్టుగా పనిచేయాలని సూచించారు. డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్‌రెడ్డి మాట్లాడుతూ గ్రూప్ రాజకీయాలను పక్కన పెట్టి మరో సారి పద్మారావుగౌడ్‌ను ఎమ్మెల్యేగా గెలిపించుకునేందుకు ప్రతి ఒక్కరు పనిచేయాలని విజ్ఞప్తి చేశారు. సీఎం కేసీఆర్ చేపడుతున్న అభివృద్ధిని ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. కార్మిక నాయకుడు శోభన్‌రెడ్డి వల్ల నాగు ఈ గుర్తింపు వచ్చిందన్నారు. టీటీయూసీ రాష్ట్ర అధ్యక్షుడు మోతె శోభన్ రెడ్డి మాట్లాడుతూ ఒయు 9 క్యాంపుల ప్రజలకు ఇండ్లు నిర్మించేందుకు, విద్యుత్ బిల్ తగ్గించేందుకు ప్రభుత్వం కృషి చేయాలని, మాణికేశ్వరీనగర్ బస్తీలో ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణం కోసం చర్యలు తీసుకోవాలని కోరారు. జిల్లా ఇంచార్జి దాసోజు శ్రావణ్ మాట్లాడుతూ భాజపా నాయకత్వం ప్రజలను విభజించి తమ పబ్బాన్ని గడుపుకునేందుకు ప్రయత్నిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు సామల హేమ, రాసూరి సునిత, కంది శైలజ, నాయకులు తలసాని సాయికిరణ్ యాదవ్, కంది నారాయణ, రామేశ్వర్ గౌడ్, వేణుగోపాల్ రెడ్డి,సిహెచ్ సునిల్ ముదిరాజ్, పాలకుర్ల శ్రీనివాస్ గౌడ్, చింతల కృష్ణస్వామి, మంత్రి వినోద్, స్టాలిన్, రాజేష్ వైష్ణావ్, జింకల మల్లేష్, ఎర్ర శ్యామ్, మధుబాబు, కూరెల్లి నాగరాజు గౌడ్, గుండెల్లి మధుకర్, వార్డు మెంబర్ యాదగిరి, పద్మ, గాయత్రితో పాటు పలువురు పాల్గొన్నారు.

## సమ్మర్ కరాటే క్యాంప్



**శివగంగానగర్‌లోని శ్రీ లక్ష్మణేశ్వర స్వామి దేవాలయం ఆవరణలో జరిగిన నాయక్ బుడో కరాటే అకాడమీ కరాటే విన్యాసాలు**

చార్మినార్, మే 1 ప్రభాతవార్త : పాతబస్తీ శివగంగానగర్‌లోని శ్రీ లక్ష్మణేశ్వర స్వామి దేవాలయం ఆవరణలో వేసవి కాలం సందర్భంగా నాయక్ బుడో కరాటే అకాడమీ ఆధ్వర్యంలో సమ్మర్ కరాటే క్యాంప్ సోమవారం ప్రారంభమైంది. కార్యక్రమంలో పాల్గొన్న శ్రీ లక్ష్మణేశ్వర స్వామి దేవాలయం మాజీ చైర్మన్ అన్నారావు కులకర్ణి మాట్లాడుతూ కరాటే విన్యాసాలు ఎంతో అద్భుతంగా ఉన్నాయని తెలిపారు. నాయక్ బుడో కరాటే అకాడమీ అధ్యక్షులు పి.గణేష్ నాయక్, మాస్టార్ రాహుల్, ఎం.వాసుదేవ్,ప్రకాష్ కుమార్ ఉదయ్, తనీషారెడ్డి, అఖిల్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఆర్మీ రోడ్లను ఓపెన్ చేయడం అభినందనీయం: లాస్య, గజ్జెల



ఆర్మీ ఏరియాలో తెరిచిన రోడ్లను పరిశీలిస్తున్న లాస్య నందిత,గజ్జెల నాగేశ్ తదితరులు

కంటోన్మెంట్, మే 1 ప్రభాతవార్త: కంటోన్మెంట్ నియోజక వర్గం పరిధిలోని ఆర్మీ ఏఓసి సెంటర్ ప్రాంతాల్లో రక్షణ శాఖ ఆదేశాల మేరకు రోడ్లను కొన్ని సంవత్సరాల నుంచి రోడ్లను మూసి వేశారు. అందుకు విరుద్ధంగా మూసి వేసిన గేట్లను, రోడ్లను తిరిగి ఓపెన్ చేయాలని బిఆర్ఎస్ నాయకులు చేపట్టిన ఆందోళన కార్యక్రమాలతో కేంద్రం దిగివచ్చి ఓపెన్ చేసింది. సోమవారం దివంగత ఎమ్మెల్యే జి.సాయన్న కూతురు లాస్య నందిత, బేవరేజెస్ కార్పోరేషన్ చైర్మన్ గజ్జెల నాగేశ్, బిఆర్ఎస్ నేతలు తెరిచిన రోడ్లను పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ వైస్ చైర్మన్ చింతల వేణుగోపాల్ రెడ్డి, మార్కెట్ డైరెక్టర్లు బత్తుల నారాయణ, భాస్కర్ ముదిరాజ్, బిఆర్ఎస్ నాయకులు పనస సంతోష్, సదానంద్ గౌడ్,రావుల సతీష్, తేజ్‌పాల్, నీరజ్,నాగినేని సరిత పాల్గొన్నారు.

## ఎఫ్‌టిఎల్ ఆక్రమణ కూల్చివేత

అల్వాల్, మే 1 ప్రభాతవార్త: చెరువు ఎఫ్‌టిఎల్ పరిధిలో ఎటు వంటి నిర్మాణాలను ఉపేక్షించేది లేదని పట్టణ ప్రణాళిక విభాగం అధికారిణి విజయశ్రీ స్పష్టం చేశారు. సోమవారం ఉదయం చినరాయుని చెరువు ఎఫ్‌టిఎల్‌లో ఇటీవల వెలిసిన అక్రమ నిర్మాణాన్ని జెసిబిలో కూల్చారు. చెరువులు ఆక్రమణలను అడ్డుకునే బాధ్యత ఇరిగేషన్‌తో పాటుగా జిహెచ్ఎంసి టౌన్ ప్లానింగ్ విభాగానిదని ఎసిపి స్పష్టం చేశారు. బఫర్ ఎఫ్‌టి ఎల్ పరిధిలో ఎటువంటి నిర్మాణాలు జరిపినా తమ దృష్టికి తీసుకుని రావాలని ఆమె కోరారు.

### ముషీరాబాద్ నియోజకవర్గంలో మేడే

**చిక్కడపల్లి..** మేడే వేడుకలు సిపిఐ ముషీరాబాద్ నియోజక వర్గం కార్యదర్శి బి.వెంకటస్వామి ఆధ్వర్యంలో సోమవారం బాగ్‌లింగంపల్లిలో ఘనంగా జరిగింది. బాగ్‌లింగంపల్లి సుందర య్య పార్కులో శంకర్‌మఠ్ కూరగాయల మార్కెట్‌లో వేడు కలు నిర్వహించారు. ఈ సందర్భంగా కార్మిక జెండాను ఆవిష్క రించి ప్రసంగించారు. కార్యక్రమంలో వాకర్స్ క్లబ్ ఆఫ్ హైద రాబాద్ సెంట్రల్ అధ్యక్షుడు రమేశ్‌రెడ్డి, కార్యదర్శి సత్యం, విశాల్, పాండు, మధు తదితరులు పాల్గొన్నారు.

## గులాబీ పోరాటంతో దిగివచ్చిన కేంద్ర ప్రభుత్వం

**మర్రి రాజశేఖర్ రెడ్డి**




ఏఓసి సెంటర్‌లో తెరిచిన గేట్ల వద్ద సంబరాలు జరుపుకున్న బిఆర్ఎస్ నేతలు

అడ్డగుట్ట,మే 1 ప్రభాత వార్త: సికింద్రాబాద్ ఏఓసి సెంటర్ మిలటరీ ఏరియాలో రక్షణ శాఖ ఆదేశాల మేరకు గత 10 సంవత్సరాల నుంచి కొన్ని రోడ్లను మూసి వేయడంతో ప్రజలు, వాహన చోదకులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని, మూసి వేసిన రహదారులను వెంటనే తిరిగి ఓపెన్ చేయాలని కంటోన్మెంట్ నియోజకవర్గానికి చెందిన బిఆర్ఎస్ నేతలు చేసిన పోరాటాల ఫలితంగానే కేంద్ర ప్రభుత్వం దిగివచ్చి మూసి వేసిన రహదారులను తిరిగి ఓపెన్ చేశారని మల్కాజిగిరి పార్లమెంట్, కంటోన్మెంట్ అసెంబ్లీ ఇన్‌ఛార్జి మర్రి రాజశేఖర్ రెడ్డి తెలిపారు. రక్షణ శాఖ ఆదేశాల మేరకు సోమవారం ఏఓసి సెంటర్‌లో మూసి వేసిన రోడ్లను తిరిగి ఓపెన్ చేసినందుకు ఆ రహదారుల వద్ద బిఆర్ఎస్ నేతలు ప్లే కార్డులు చేతబూని సంబరాలు జరుపుకున్నారు. తాము చేసిన పోరాటాల ఫలితంగానే కేంద్ర ప్రభుత్వం దిగివచ్చిందన్నారు. ఈ కార్యక్రమంలో కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జక్కుల మహేశ్వర్‌రెడ్డి, మాజీ బోర్డు సభ్యులు పాండు యాదవ్, నళిని కిరణ్, లోకనాథం, జయప్రకాశ్, బిఆర్ఎస్ నేతలు ముప్పిడి మధుకర్, పెద్దాల నర్సింహ్మా యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎఐటియుసి ఆధ్వర్యంలో ఘనంగా మేడే వేడుకలు



అంబర్‌పేటలో జరిగిన మేడే వేడుకల్లో పాల్గొన్న ఎఐటియుసి నేతలు బి.వెంకటేశం, ఇ.టి.నర్సింహ తదితరులు

హైదరాబాద్, మే 1 ప్రభాతవార్త : ఎఐటియుసి ఆధ్వర్యంలో అంబర్‌పేట నియోజకవర్గంలో మేడే వేడుకలు ఘనంగా జరిగాయి. సోమవారం అంబర్‌పేట, గోల్నాక, తిలక్‌నగర్, నల్లకుంట ప్రాంతాల్లో ఎఐటియుసి పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎఐటియుసి రాష్ట్ర కార్యదర్శి, అంబర్‌పేట సిపిఐ పార్టీ ఇన్‌చార్జి బి.వెంకటేశం, సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు ఇటి నర్సింహాలు పాల్గొని మాట్లాడారు. ప్రపంచ వ్యాప్తంగా కార్మికులు మేడే వేడుకలను సంతోషంగా జరుపుకుంటున్నారని పేర్కొన్నారు.మేడే వేడుకలను స్ఫూర్తిగా తీసుకొని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ విధానాలపై పోరాడాలని పిలుపు నిచ్చారు. గత తొమ్మిదేళ్లుగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికుల సమస్యలను పరిష్కరించడం లేద న్నారు. పాలకులు కార్మిక వ్యతిరేక చర్యలకు పాల్పడుతున్నారని, వీటిని ఎప్పటికప్పుడు తిప్పికొట్టాలని పిలుపు నిచ్చారు. ఆటో క్యాబ్ బిల్డింగ్ ఆశ అంగన్వాడి వర్కర్ల సమస్యల ను పట్టించుకోవడం లేదన్నారు. వచ్చే ఎన్నికల్లో కార్మిక వ్యతిరేక ప్రభుత్వాలకు తగిన గుణపాఠం చెప్పాలన్నారు. ఈ కార్యక్రమంలో కార్మిక నాయకులు బి.రాజుగౌడ్, టి.రాజశేఖర్‌రెడ్డి, బి.తిరుమలేష్‌గౌడ్, రవీందర్‌రెడ్డి, ఏల్లేష్, రాజు, సత్తయ్య నర్సింగ్, భూపతి తదితరులు పాల్గొన్నారు.

## నిజాంపేట్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ నూతన కమిటీ నియామకం

నిజాంపేట్, మే 1 ప్రభాతవార్త: కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ సర్వసభ్య సమావేశం బాచుపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సోమవారం జిల్లా డీసీసీ అధ్యక్షుడు నందికంటి శ్రీధర్, నియోజకవర్గ పార్టీ నాయకుడు మా జీ ఎంపీపీ, టీపీసీసీ ప్రతినిధి కొలన్ హన్మంతరెడ్డి సమక్షంలో జరిగింది. ఈ సమావేశంలో ఎన్ఎంసీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా కొలన్ రాజశేఖ ర్‌రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ప్రవీణ్‌రెడ్డి, అరవింద్, ఉపాధ్యక్షులుగా మధుసూధన్‌రెడ్డి, సయ్యద్ రఫాత్, ప్రధాన కార్యదర్శు లుగా జీవన్‌రెడ్డి, ఎం.ఎస్.చౌదరి, కార్యదర్శిగా శ్రీశైలం, పార్టీ సలహదారులుగా సత్తిరెడ్డి, ప్రతాప్‌రెడ్డి, వెంకటేశ్వర్‌రావు, పార్టీ ఓబీసీ సెల్ చైర్మన్‌గా సి.హెచ్ జీతయ్య, అధ్యక్షుడిగా శ్రీశైలం యాదవ్, ప్రధాన కార్యదర్శిగా కోటయ్యగౌడ్, పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షుడిగా మ హేష్, వర్కింగ్ ప్రెసిడెం ట్‌గా జీతయ్యలను ఎన్నుకున్నారు.

## సిఐటియు ఆధ్వర్యంలో మేడే



మే డే ఉత్సవాలల్లో పాల్గొన్న బిఆర్ఎస్ నాయకులు జి.జి.వై.ఎఫ్ చైర్మన్ గడ్డం శ్రీనివాస్‌యాదవ్

అఫ్జల్‌గంజ్,మే1ప్రభాతవార్త: ప్రపంచ కార్మికుల దినోత్సవాన్ని పురస్కరించుకుని గోషామహల్ నియో జకవర్గం సిఐటియు ఆధ్వర్యంలో నిర్వహించిన మేడే ఉత్సవాలల్లో బిఆర్ఎస్ నాయకులు,గడ్డం గంగాధర్ ఫౌండేషన్ చైర్మన్ గడ్డం శ్రీనివాస్‌యాదవ్ పాల్గొ న్నారు. ఈసందర్భంగా మెమెంటోను అందచేశారు. ఆయన మాట్లాడుతూ కార్మికుల హక్కు సాధన కోసం సంఘటితంగా ఉద్యమించాలని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో జోనల్ కమిటిసభ్యులు ఎండి అబ్బాస్,కె.జంగయ్య,పి.నాగేశ్వర్,టి. అంజనే యులు, ఎం.వెంకటేష్,బి.గంగాపురి, ఎన్.గోపాల్, ఎన్.కిరణ్, నర్సింహ్మా,కె.సత్యనారాయణ పాల్గొన్నారు.

## జి.వెంకటస్వామి పేరు మీద శ్రమశక్తి అవార్డులు



ఆనందరావుకు అవార్డు ప్రదానం చేసి సత్కరిస్తున్న నాయకులు

సైఫాబాద్, మే 1 ప్రభాత వార్త: జి.వెంకటస్వామి (కాకా) స్మారక మండలి చైర్మన్ గోల్లపల్లి దయా నందరావు ఆధ్వర్యంలో సోమవారం ట్యాంక్‌బండ్ వద్దగల కాకా విగ్రహం ఎదుట మే డే ఉత్స వాలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ప్రభుత్వ, ప్రైవేటు రంగాలలో పని చేస్తున్న కార్మికులకు శ్రమశక్తి అవార్డులను, మేనేజ్‌మెంట్‌లకు బెస్ట్ మేనేజ్‌మెంట్ అవార్డులను ప్రదానం చేయడం జరిగింది. సింగరేణి కాలరీస్ కంపెనీ జనరల్ మేనేజర్ అందెల ఆనందరావుకు బెస్ట్ మేనేజ్‌మెంట్ అవార్డును ప్రదానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వివిధ కార్మిక సంఘాల నాయకులు, ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సామాజిక తెలంగాణ రాష్ట్ర సమితి (ఎస్‌టిఆర్ఎస్) అధ్యక్షుడు పోకల కిరణ్‌కుమార్, కార్మిక నాయకులు గూడ ఐలయ్యగౌడ్, అమర్‌బాబు, మహేశ్వర్‌రాజ్, మల్లు శివరాం, గడ్డం అనిత, మద్దెల శివకుమార్, నవీన్‌రాజ్, నందికంటి సాయికుమార్, నంది కొండలరావు, అభిరామ్, చిత్ర చంద్రశేఖర్, లక్ష్మీపార్వతి, తార జయమ్మ, కత్తి నరసింహారావు తదితరులు పాల్గొని ప్రసంగించారు. కార్మిక ఉద్యమానికి తెలంగాణలో అంకురార్పణ చేసి అంతర్జాతీయ కార్మిక సమైక్య చైర్మన్‌గా జెనీవాలో ప్రారంభించిన జి.వెంకటస్వామి పేరు మీద శ్రమశక్తి అవార్డులు ప్రదానం చేయడం గొప్ప విశేషమన్నారు. వెంకటస్వామి తన జీవితం మంతా కార్మికుల కోసం కృషి చేశారని వారు కొనియాడారు.

## దుండిగల్ మున్సిపాలిటీ పరిధిలో అక్రమ నిర్మాణాల కూల్చివేత



దొమ్మరపోచంపల్లిలో అక్రమ షెడ్డును కూల్చివేస్తున్న దృశ్యం

దుండిగల్, మే1 ప్రభాతవార్త: కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సి పాలిటీ పరిధిలోని అక్రమ నిర్మాణాలపై మున్సిపల్ అధికారులు కొరఢా ఝుళిపించారు. సోమవారం మున్సిపాలిటీ పరిధిలో 6 అక్రమ నిర్మాణాలను గుర్తించిన అధికారులు ఏక కాలంలో కూల్చివేశారు. అక్రమ నిర్మాణదారులను మున్సిపల్ అధికారులు పలుమార్లు హెచ్చరించినా భేఖాతరు చేస్తూ యథేచ్ఛగా అక్రమ నిర్మాణాలకు పాల్పడుతున్నవారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని కమిషనర్ కె.సత్యనారాయణరావు హెచ్చరించారు. దుండిగల్ మున్సిపాలిటీ పరిధిలోని గాగిల్లాపూర్ వార్డు సర్వే నెంబర్ 217, ప్లాట్ నెంబర్ 64,65లలో అనుమతులు లేకుండా సెల్లార్ నిర్మాణం చేపడుతున్నారనే సమాచారం అందుకున్న మున్సిపల్ అధికారులు నిర్మాణ స్థలంకు చేరుకొని సెల్లార్‌ను తొలగించడంతో పాటు అదే ప్రాంతంలో అక్రమంగా నిర్మిస్తున్న మరో సెల్లార్‌ను జేసీబీ సహాయం తో పూడ్చివేశారు. అదే విధంగా దొమ్మరపోచంపల్లి 9వ వార్డు సర్వేనెంబర్ 94లో అనుమతు లేకుండా నిర్మిస్తున్న షెడ్డు, బహదూర్‌పల్లి సర్వే నెంబర్ 110/ఏ, ప్లాట్ నెంబర్ 8లో అక్రమంగా నిర్మిస్తున్న సెల్లార్‌లను జేసీబీతో తొలగించారు.







సికింద్రాబాద్‌లో జెండాను ఆవిష్కరిస్తున్న ఆటో యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎండి ఉమర్‌ఖాన్ తదితరులు, బోయిన్‌పల్లి మార్కెట్ వద్ద మేడే ఉత్సవాల్లో పాల్గొన్న ఏఐటియుసి నేత నర్సింహ్మా తదితరులు, మేడే సందర్భంగా మజ్జిగ అందిస్తున్న సీనియర్ సిటిజన్లు







విఎస్‌టి కంపెనీ సీనియర్ కార్యకర్తలను ఉద్దేశించి ప్రసంగిస్తున్న యూనియన్ అధ్యక్షుడు వి.శ్రీనివాస్‌రెడ్డి, ఎఐటీయూసి కార్మికులతో మేయర్ కొలన్ నీలాగోపాల్‌రెడ్డి, కార్మిక జెండాను ఎగురవేస్తున్న ముద్దాపురం మదన్‌గౌడ్

## కనుల పండువగా గురు విశ్వస్ఫూర్తి జయంతి వేడుకలు



బండ్లగూడ గ్రామంలో శ్రీశ్రీశ్రీ గురు విశ్వస్ఫూర్తి జన్మదిన వేడుకలను జరుపుకుంటున్న దృశ్యం

నార్సింగి, మే 1 ప్రభాతవార్త : గండిపేట్ మండలంలోని బండ్లగూడ కార్పోరేషన్‌లో ప్రముఖ ఆధ్యాత్మిక గురువు శ్రీశ్రీశ్రీ గురు విశ్వస్ఫూర్తి జయంతి వేడుకలు కనుల పండువగా జరిగాయి. వందలాది మంది భక్త జనుల భక్తి,గీతాలపనల మధ్య ఈ ఉత్సవాలు జరిగాయి. ఈ సందర్భంగా ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేసి వచ్చిన ప్రతీ ఒక్కరికి ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించి, మందులు పంపిణీ చేశారు. అనంతరం మాధ్యమికం ద్వారా గురు విశ్వస్ఫూర్తి మాట్లాడుతూ భక్తుల అనుమానాలను నివృత్తి చేశారు. కోరికలు నెర వేరేలా ఆశీర్వదించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిది :గా విచ్చేసిన తెలుగు యూనివర్సిటీ విశ్రాంత సంచాల కులు ఆచార్య గౌరీశంకర్ మాట్లాడుతూ గురు విశ్వస్ఫూర్తి చూపించిన యోగ,ఆసన,ప్రాణాయామం, ధ్యానం విధానం ద్వారా సంపూర్ణ మానవతా విలువలతో కూడిన నవ ఆదర్శ సమాజ నిర్మాణం సాధ్యపడుతుందన్నారు. నిత్యం ధ్యానం చేస్తే సకల సమస్యలను ఎదుర్కొనే శక్తి మీకు వస్తుందని తెలిపారు. ప్రతీ వ్యక్తిలో సహజసిద్ధమైన శక్తి అంతర్గతంగా ఉంటుందని, దాన్ని ధ్యానం ద్వారా గుర్తించి సమస్యల నుంచి బయటపడే మార్గాలను అవలంభించవచ్చున్నారు. 1.మే నుంచి 30.మే వరకు ఉచిత ఆన్‌లైన్ కంప్యూటర్ క్లాస్‌లను నిష్ణాతులైన అధ్యాపగణంతో నిర్వహిస్తున్నామని, అలాగే 25ప్రాం తాలలో చలివేంద్రాలను నడిపిస్తున్నామని వివరించారు. నిరుపేదలకు చీరలు, పంచెలు, సైకిళ్లు పంపిణీ చేశారు. ఈ ఉత్సవాలు ముగిసిన అనంతరం ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో భక్తులంతా పాల్గొని భోజనాలు చేశారు. ఈ కార్యక్రమంలో విశ్వ చైతన్య వేదిక ప్రతిని ధులు పి.శంకర్‌రావ్, రాజేంద్ర, రాందాస్ ముదిరాజ్‌లతో పాటు వెయ్యి మందికి పైగా భక్తజనులు పాల్గొన్నారు.

# ఘనంగా కార్మికుల వేడుకలు

### ఘనంగా మేడే ఉత్సవాలు

**సికింద్రాబాద్..** సికింద్రాబాద్‌లో 137వ మేడే ఉత్సవాలను ఘ నంగా జరిపారు. ఆటో యూనియన్ నాయకులు చిలకల గూడ, వారాసిగూడ, పద్మారావునగర్, గాంధీఆస్పత్రి, మైలార్ గడ్డ ప్రాంతాలలో ఏఐటీయూసీ ఆటో యూనియన్ నాయకులు జెండాలను అవిష్కరించి ఉత్సవాలను జరుపుకు న్నారు. ఈ కార్యాక్రమంలో ఆటో యూనియన్ రాష్ట్ర ఉపాధ్య క్షుడు ఎండి ఉమర్‌ఖాన్, నగర అధ్యక్షుడు కొమురెల్లి బాబు, షేక్ లతీష్, జయకుమార్, లక్ష్మణ్, హరి, దర్శన్, రమేష్, అంజి పాల్గొన్నారు.

### కార్మికుల్లో స్ఫూర్తిని రగిలించేది మేడే : జంపనప్రతాప్

**కంటోన్మెంట్..** కార్మికుల హక్కు సాధన కోసం సంఘటితంగా ఉద్యమించాలని, కార్మికుల ఐక్యతకు మేడే నిదర్శనమని కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జంపనప్రతాప్ తెలిపారు. మేడేను పురస్కరించుకొని బోయిన్‌పల్లి ప్లేగ్రౌండ్ వద్ద నిర్వహించిన వేడుకలకు ఆయన ముఖ్య అతిధిగా హాజరై ప్రసంగించారు. ఏఐటియుసి రాష్ట్ర కార్యదర్శి ఎం.నరి సింహ్మా మాట్లాడుతూ కంటోన్మెంట్ బోర్డు పరిధిలో పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికులకు జంపనప్రతాప్ ఎల్లప్పుడు అండగా ఉంటానని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో కంటోన్మెంట్ బోర్డు ఎసూపర్‌వైజర్‌లు గణేష్,శేఖర్, వెంకట స్వామి, మహిళా కార్మికులు గీతా మాణిక్యం, పద్మ, స్వరూప, లక్ష్మి, నీలమ్మ తదితరులు పాల్గొన్నారు.

**అల్వాల్..** అల్వాల్ సీనియన్ సిటిజన్లు మేడే సందర్భంగా పౌరులకు మజ్జిగ పంపిణీ చేశారు. గోల్నాక అల్వాల్ జెఎసి శిభిరం వద్ద పాదచారులు వాహనదారులకు మజ్జిగ ఇచ్చారు. సమాజానికి సీనియర్ సిటిజన్లుగా ఎంతో కొంత సేవ చేయా లనే సంకల్పంతో కార్యక్రమాన్ని నిర్వహించామని అసోసి యేషన్ అధ్యక్షుడు సౌందర్యేశ్వరరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాజసింహారెడ్డి, పాపారావు, సూర్యప్రకాష్ రామచంద్రయ్య, సుబ్బారావు,గోపాల్, ఆటో ఈశ్వర్, సురేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### విఎస్‌టి కార్మికుల సమస్యల పరిష్కారమే ధ్యేయం-విఎస్ఆర్

**చిక్కడపల్లి..** విఎస్‌టి కార్మికుల సమస్యల పరిష్కారమే ధ్యే యంగా పనిచేస్తున్నానని విఎస్‌టి వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు, టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నేత వి.శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. శనివారం మేడే సందర్భాన్ని పురస్కరించుకుని బాగ్ లింగంపల్లి విఎస్టీ యూనియన్ కార్యాలయంపై పార్టీ పతాకా న్ని ఆవిష్కరించి ప్రసంగించారు. అనంతరం సీనియర్ కార్మికులను ఘనంగా సత్కరించి ప్రసంగించారు. విఎస్‌టి కార్మికుల హక్కుల పరిరక్షణ కోసం కంపెనీ యాజమాన్యంతో రాజీలేని పోరాటాన్ని సాగిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ ప్రధాన కార్యదర్శి ఐ.ప్రభాకర్, హారీ సిల్వెస్టర్, రాములు, ఆతీక్ అహ్మద్, శంకర్‌రావు, రణధీర్‌రెడ్డి, మల్లేశం, మధుసూదన్, సత్యనారాయణ, సొసైటీ చైర్మన్ శ్రీనివాసులు, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

### లోక్‌దళ్ కార్యాలయంలో మే-డే వేడుకలు

**సైఫాబాద్..** అంతర్జాతీయ మే-డే వేడుకలు సోమవారం లోక్‌దళ్ పార్టీ తెలంగాణ రాష్ట్ర కార్యాలయంలో ఘనంగా జరిగాయి. పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పి.వెంకటరాజేశ్వర్‌రావు ఈ సందర్భంగా మాట్లాడుతూ కార్మికుల పొట్టలు కొట్టేందుకు ప్రధాని మోదీ ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటుపరం చేయడం, మూసివేయడం చేస్తున్నారని ఆరోపించారు. కార్మికు లంతా ఐక్యంగా ఉండి కార్మిక చట్టాలను కాపాడుకోవాల్సిన అవసరం ఉందని, అవసరమైతే ఉద్యోగ, కార్మికులు ఐక్యంగా ఉద్యమాలు చేపట్టాలని పిలుపునిచ్చారు. దేశానికి సంపదను సృష్టించే కార్మికులపై కేంద్రం మొండి వైఖరిని విడనాడి వారి సంక్షేమానికి పాటుపడాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కార్మిక నాయకులు రాము, విశాల్, జాఫర్, యాదగిరి, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

### నిజాంపేట్‌లో కార్మికుల దినోత్సవ వేడుకలు

**నిజాంపేట్..** అంతర్జాతీయ కార్మికుల దినోత్సవం సందర్భంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి నిజాంపేట్ గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద ఏఐటీయూసి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్మిక దినోత్సవ వేడుకలకు మేయర్ కొలన్ నీలాగోపాల్‌రెడ్డి ముఖ్య అతిధిగా హాజరై జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ కార్మికులు తమ హక్కులకై ఎన్నో పోరాటాలు చేసి రక్తం చిందించి సాధించుకున్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ ఏనుగుల శ్రీనివాస్‌రెడ్డి, సబితారెడ్డి, సీపీఐ నాయకులు శ్రీనివాస్, బాలకృష్ణ, దుర్గయ్య, యాద య్య, జీతయ్య, శంకరయ్య, మున్సిపల్ కార్మికులు పాల్గొన్నారు.

### కార్మికులు తమ హక్కులను పోరాడి సాధించుకోవాలి

**పేట్‌బషీరాబాద్..** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం జీడిమెట్ల ఇండస్ట్రియల్లో నిర్వహించిన ప్రపంచ కార్మిక దినోత్సవ వేడుకలకు సోమవారం కార్మిక నాయకుడు ముద్దాపురం మదన్‌గౌడ్ పాల్గొని కార్మిక జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా మదన్‌గౌడ్ మాట్లాడుతూ కాంట్రాక్ట్ విధానం వల్ల కార్మికులకు తీరని అన్యాయం జరుగుతుందన్నారు. కార్మికులం దరూ ఏకతాటి పైకి వచ్చి ఐక్యంగా పోరాడి తమ హక్కులను సాధించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కార్మిక నాయకులు, కార్మికులు పాల్గొన్నారు.

### సుభాష్‌నగర్ డివిజన్‌లో మేడే వేడుకలు

**జీడిమెట్ల..** ప్రపంచ కార్మికుల దినోత్సవం సందర్భంగా కుత్బు ల్లాపూర్ నియోజకవర్గం సుభాష్‌నగర్ డివిజన్ పరిధిలో సోమవారం నిర్వహించిన మేడే వేడుకల్లో మాజీ కార్పొరేటర్ సురేష్‌రెడ్డి ముఖ్య అతిధిగా హాజరై జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా సురేష్‌రెడ్డి మాట్లాడుతూ కార్మికుల సమస్యల ను పరిష్కరించడంతో తాను ఎల్లప్పుడూ ముందుంటానని, నిత్యం ప్రజలతో ఉంటూ డివిజన్ పరిధిలోని పారిశ్రామికవాడ కార్మికుల కష్టసుఖాలను తెలుసుకుంటున్నానన్నారు.కార్మికుల కష్టానికి తెలంగాణ ప్రభుత్వం ఎన్నో చట్టాలను అమలు చేసిం దన్నారు. ఈ కార్యక్రమంలో కార్మిక నాయకులు పాల్గొన్నారు.



కార్మికులతో మాజీ కార్పొరేటర్ సురేష్‌రెడ్డి



టీఎస్ యూటీఎఫ్ కార్యాలయంలో మేడే సందర్భంగా జెండా ఆవిష్కరిస్తున్న నాయకులు

### విద్యారంగంలో శ్రమదోపిడీ అంతం కావాలి

**టీఎస్‌యూటీఎఫ్ అధ్యక్ష ప్రధానకార్యదర్శులు కె.జంగయ్య, చావ రవి**

**ధర్నాచౌక్..** విద్యారంగంలో శ్రమదోపిడీ అంతం అయ్యేవరకు ఐక్యంగా ఉద్యమించాలని టీఎస్‌యూటీఎఫ్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కె.జంగయ్య, చావ రవి పిలుపునిచ్చారు. సోమవారం మేడే సందర్భంగా దోమలగూడలోని టీఎస్‌యూ టీఎఫ్ కార్యాలయంలో వేడుకలు నిర్వహించారు. ఈ సంద ర్భంగా సీనియర్ నాయకులు మస్తాన్‌రావు అరుణ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం జంగయ్య అధ్యక్షతన జరిగిన సమావేశంలో ప్రధాన కార్యదర్శి చావ రవి మాట్లాడుతూ పాలకులు కార్మికుల సంక్షేమాన్ని విస్మరించి పనిగంటలు పెంచి, సమాన పనికి సమాన వేతనాలు ఇవ్వకుండా శ్రమదోపిడీకి పాల్పడుతున్నారని ఆరోపించారు. విద్యారంగం లో కూడా ఖాళీలు భర్తీ చేయకుండా కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్, గెస్ట్, పార్ట్‌టైంల పేరుతో ఉపాధ్యాయులను నియమించి, అతి తక్కువ జీతాలతో పూర్తి స్థాయి పనిచేయించుకుంటూ ప్రభుత్వమే శ్రమ దోపిడీకి పాల్పడుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. మేడే స్ఫూర్తితో శ్రమదోపిడీ అంతానికై పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు పి.మాణిక్‌రెడ్డి, గాలయ్య, సింహాచలం, శారద, వెంకటప్ప, గోపాల్‌నాయక్, రాజారావు, శ్యాంసుందర్, జయసింహారెడ్డి, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## పాతబస్తీలో తెలుగు సినీ హీరో నాగ చైతన్య సందడి

చార్మినార్, మే 1 ప్రభాతవార్త : ప్రముఖ తెలుగు సినీ హీరో అక్కినేని నాగ చైతన్య సోమవారం హైదరాబాద్ పాతబస్తీలో సందడి చేశారు.హీరో నాగ చైతన్యను అభిమానులు ఎంతో ఉత్సాహంతో చూశారు.సోమవారం మధ్యాహ్నం 12.30 గంటల సమయంలో చార్మినార్ సమీపంలోని ఇరానీ చాయ్ విక్రయానికి ఎంతోగానో ప్రసిద్ది గాంచిన నిమ్రా హోటల్‌ను నాగ చైతన్య సందర్శించారు. నిమ్రా హోటల్‌లో హీరో నాగ చైతన్య పదిహేను నిమిషాలు పాటు గడిపారు.నిమ్రా హోటల్‌కు చెందిన ఛాయ్‌ను నాగ చైతన్య ఎంతో ప్రీతితో త్రాగారు.చార్మినార్‌ను సందర్శించటానికి వచ్చిన పర్యాటకులు,అభిమానులు హీరో నాగ చైతన్యను చూడటానికి ఎగబడ్డారు.నిమ్రా హోటల్ యజమాని ఎండి సన్స్ అస్లాం అండ్ అలీలు నాగ చైతన్యకు చారి నార్ మోమెంటోను ప్రధానం చేశారు.అంతకు ముందు మదీనా సమీపంలోని నయాబ్ హోటల్‌ను ప్రముఖ తెలుగు సినీ హీరో అక్కినేని నాగ చైతన్య సందర్శించారు.

## హక్కుల కోసం పోరాటం చేయాలి: దండు సురేందర్‌మాదిగ

బేగంబజార్, మే 1 ప్రభాతవార్త: హక్కుల కోసం పోరాటం చేయాల్సి అవసరం ఎంతైనా ఉందని మాదిగ హక్కుల దండోరా జాతీయ అధ్యక్షులు దండు సురేందర్‌మాదిగ అన్నారు. ప్రపంచ కారి ్మక దినోత్స వాన్ని పురస్కరించుకుని మాదిగహక్కుల దండోరా ట్రేడ్ యూనియన్ ఆధ్వర్యంలో సిటి కళాశాల చౌరస్తా వద్ద జిహెచ్ఎంసి ఔట్‌సోర్సింగ్ మహిళ కార్మికులతో కలిసి మేడే ఉత్సవాల్లో పాల్గొన్ని కేక్‌కట్ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాటి నుండి నేటి వరకు పాలకులు ఔట్‌సోర్సింగ్ కార్మికులను ఏమాత్రం పట్టించుకోవడంలేదని ఆరోపించారు.కేవలం వెట్టి చాకిరి తప్ప వారికి వసతులు కల్పించడం లేదని ఆరోపించారు.ముఖ్యమంత్రికెసిఆర్ గ్రేటర్ హైదరాబాద్ మహానగర పాలకసంస్థలో రోడ్లను శుభ్రం చేసే కార్మికులను పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు. మాదిగ అభ్యుదయ సంఘం అధ్యక్షులు ఎంపి.సదానంద్ మాట్లాడుతూ పెరుగుతున్న ధరలకు అనుగుణంగా తెలంగాణ ప్రభుత్వం కార్మికులకు కనీస వేతనాలను పెంచాలన్నారు. ఈకార్యక్రమంలో మాదిగ హక్కుల దండోరా ట్రేడ్‌యూనియన్ కన్వీనర్ కె.సాయి మనో జ్‌కుమార్, దళితరత్న అవార్డు గ్రహీత భీమనపల్లి ప్రభాకర్,కార్మి కులు పి.సుమిత్రమ్మ, యాదమ్మ, యూనియన్ ప్రధాన కార్యదర్శి సుబాష్,నిర్మల,జగదీష్,చిట్టెమ్మ తదితరులు పాల్గొన్నారు.

### తెలంగాణ భజరంగ్ సేనా అధ్యక్షులుగా ఎన్.ఆర్ లక్ష్మన్‌రావుగుప్త

బేగంబజార్, మే 1 ప్రభాతవార్త: బేగంబజార్ తెలంగాణ భజరంగ్ సేనా అధ్యక్షులుగా ఎన్.ఆర్.లక్ష్మన్ రావుగుప్తను జాతీయ భజరంగ్‌సేనా అధ్యక్షులు రణదీర్ పటేరియా,ప్రధాన కార్యదర్శి అశోక్‌శర్మలు నియమించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి తెలంగాణ రాష్ట్ర భజరంగ్‌సేనా అధ్యక్షులుగా నియమించిన జాతీయ అధ్యక్షులు,కార్యదర్శిలకు ప్రత్యేక కృతజ్ఞతలుతెలిపారు.హిందు ధర్మం కోసం తనవంతు కృషి చేస్తానన్నారు. తెలంగాణ వ్యాప్తంగా భజరంగ్‌సేనా విస్తరించేందుకుగాను పాటుపడుతానన్నారు.

## బిఆర్ఎస్ కార్మిక విభాగం ఆధ్వర్యంలో మేడే ఉత్సవాలు



బిఆర్ఎస్ ముఖ్యనాయకుల సమావేశంలో మాట్లాడుతున్న నాంపల్లి నియోజకవర్గం ఇంచార్జ్ సిహెచ్.ఆనంద్‌కుమార్‌గౌడ్

అఫ్జల్‌గంజ్,మే 1ప్రభాతవార్త: ప్రపంచ కార్మికుల దినోత్సవాన్ని పురస్కరించు కుని నాంపల్లి నియోజక వర్గం బిఆర్ఎస్ కార్మిక విభాగం ఆద్వర్యంలో మేడే ఉత్సవాలను నిర్వహించారు. ఈ కార్యక్ర మంలో పాల్గొన్న నాంపల్లి నియోజక వర్గం బిఆర్ఎస్ ఇన్‌చార్జ్ సిహెచ్.ఆనంద్ కుమార్‌గౌడ్ మాట్లాడుతూ కార్మికుల శ్రేయస్సు కొరకు తెలంగాణ ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో కార్మిక విభాగం అధ్యక్షు లు విద్యాసాగర్,మురళీ,పవన్, ఎం.నరేం దర్, నహీం, వాల్మీకి పాల్గొన్నారు.

# నూతన సచివాలయంలో కొలువు దీరిన తొలి తెలంగాణ మహిళా మంత్రి సబితా ఇంద్రారెడ్డి



నూతన సచివాలయంలోని తన కార్యాలయంలో కొలువు దీరి ఫైళ్ళపై తొలి సంతకం చేస్తున్న తొలి తెలంగాణ మహిళా మంత్రి సబితా ఇంద్రారెడ్డి

**సరూర్‌నగర్, మే 1 ప్రభాతవార్త:** బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్మించిన డాక్టర్ బిఆర్ అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో తొలి తెలంగాణ మహిళా మంత్రి పట్లోళ్ళ సబితా ఇంద్రారెడ్డి కొలువు దీరారు. కొత్తగా ఏర్పడిన తెలంగాణ రాష్ట్రంలో రెండవ సారి కెసిఆర్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మొట్టమొదటి మహిళా మంత్రిగా సబితా ఇంద్రారెడ్డి ప్రమాణ స్వీకారం చేసి విద్యాశాఖ బాధ్యతలు తీసుకున్న సంగతి విదితమే. అయితే కెసిఆర్ చేతుల మీదుగా ప్రారంభోత్సవం జరిగిన నూతన సచివాలయంలో మొదటి అంతస్తులోని బి వింగ్‌లో ఏర్పాటు చేసిన విద్యాశాఖ కార్యాలయంలో ఆమె కొలువు దీరి రాష్ట్రంలోని ప్రాథమిక పాఠశాలల్లో పని చేస్తున్న 19,800 మంది ఉపాధ్యాయులకు రూ.34.25 కోట్లతో పంపిణీ చేయనున్న ట్యాబ్‌లకు సంబంధించిన అదేవిధంగా 5వేల ప్రాథమికపాఠశాలల్లో ఏర్పాటు చేయనున్న లైబ్రరీ కార్నర్‌లకు సంబంధించిన ఫైళ్ళపై మంత్రి నూతన సచివాలయంలోని తన ఛాంబర్‌లో తొలి సంతకం చేశారు. కాగా కొత్త సచివాయంలో కొలువు దీరిని సబితారెడ్డికి సంబంధిత శాఖ అధికారులు ఘన స్వాగతం పలికారు. అదేవిధంగా ఆమె తనయులు కార్తీక్‌రెడ్డి, కౌశిక్‌రెడ్డి, కళ్యాణ్‌రెడ్డి, కుటుంబ సభ్యులు అభినందించారు. రంగారెడ్డి జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ డాక్టర్ తీగల అనితా హరినాథ్‌రెడ్డి, మీర్‌పేట్ మేయర్ ముడావత్ దుర్గ దీప్‌లాల్ చౌహాన్ తదితరులు మంత్రికి పుష ్పగుచ్ఛానిచ్చి అభినందనలు తెలియజేశారు.

## వైభవంగా శ్రీవారికి వార్షిక చందనోత్సవం

**మల్కాజిగిరి, మే 1 ప్రభాతవార్త :** మల్కాజిగిరి నియోజకవర్గంలోని ఆనంద్ బాగ్ చౌరస్తా వద్ద గల శ్రీలక్ష్మీ వేంకటేశ్వర స్వామి దేవస్థానంలో మే 1వ తేదీ వైశాఖ శుద్ధ ఏకాదశి సోమవారం శ్రీవారికి వార్షిక చందనోత్సవం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా 108కళశాలలో పంచామృతాలు, ఫల రసాలు, గంధాది సుగంధ పరిమళ ద్రవ్యాలతో శ్రీవారికి అభిషేక సేవ అనంతరం శ్రీవారికి చందనకాప్పు సేవ జరిపారు. కార్యక్రమంలో వినాయక నగర్ డివిజన్ కార్పొరేటర్ క్యానం రాజ్యలక్ష్మీ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## కాలనీలో మౌలిక వసతులు కల్పించండి

**తుర్కయంజాల్, మే 1 ప్రభాతవార్త :** తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధి తొర్రూర్ గ్రామంలోని 17వ వార్డు సాయిగణేష్‌కాలనీలో మౌలిక వసతులు కల్పించాలని కాలనీ అధ్యక్షుడు వద్దిగళ్ల బాబు ఆధ్వర్యంలో స్థానిక కౌన్సిలర్ నక్క శివలింగంగౌడ్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా శివలింగం మాట్లాడుతూ దశలవారీగా వార్డు అభివృద్ధి చేస్తామన్నారు. త్వరలోనే గణేష్ కాలనీలో సమస్యలన్నిటిని పరిష్కరిస్తానని హామీనిచ్చారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు వీరబాబు, శ్రీనివాస్ చారి, వెంకటేశ్వర్లు, పరుశురాం, రమేష్, వెంకటేష్, ప్రవీణ్ కుమార్, సునీల్, లింగారెడ్డి, ప్రసాద్ రావు, శంకర్, వీర చారీ, కరుణాకర్, బాబు తదితరులు పాల్గొన్నారు.

## మునగనూరులో కమ్యూనిటి హాల్ ప్రారంభం : ఎమ్మెల్యే మంచిరెడ్డి



కమ్యూనిటి హాల్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే మంచిరెడ్డి తదితరులు

**తుర్కయంజాల్, మే 1 ప్రభాతవార్త :** ఇబ్రహీంపట్నం నియోజకవర్గ అభివృద్దే ధ్యేయంగా అహర్నిశలు కృషి చేస్తున్నట్టు ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి తెలిపారు. తుర్కయంజాల్ మున్సిపాలిటీ మునగనూర్ శ్రీజయసూర్యనగర్ కాలనీలో నూతనంగా నిర్మించిన కమ్యూనిటీ హాల్ భవనాన్ని ఎమ్మెల్యే కిషన్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కమ్యూనిటి హాల్‌ను కాలనీవాసులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కమ్యూనిటి హాల్ ప్రహరికి రూ.5లక్షలు, 10 కరెంటు స్తంభాలు మంజూరు చేస్తున్నట్టు తెలిపారు. మున్సిపాలిటీ పరిధిలోని ప్రతి కాలనీ అభివృద్దే తమ ధ్యేయమన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించటంలో ముందున్నదన్నారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ వైస్ చైర్మన్ కొత్తకుర్మ సత్తయ్య, రైతుబంధు సమితి అధ్యక్షుడు వంగేటి లక్ష్మారెడ్డి, బీఆర్ఎస్ తుర్కయంజాల్ అధ్యక్షుడు, వేముల అమరేందర్‌రెడ్డి, కౌన్సిలర్లు వేముల స్వాతి అమరేందర్‌రెడ్డి, తాళ్లపల్లి సంగీత మోహన్ గుప్తా, బొక్క రవీందర్‌రెడ్డి, నాయకులు కందాడ లక్ష్మారెడ్డి, సామ సంజీవరెడ్డి, బొక్క గౌతంరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## కాలనీలలో కార్పొరేటర్ ప్రేమ్‌కుమార్ పర్యటన

**మల్కాజిగిరి, మే 1 ప్రభాతవార్త:** ఈస్ట్ ఆనంద్‌భాగ్ డివిజన్ పరిధిలోనీ సత్య రాఘవేంద్రకాలని, సత్తిరెడ్డినగర్ కాలనీలలోని ప్రాంతాల్లో కార్పొరేటర్ వై. ప్రేమ్‌కుమార్ పర్యటించారు. ఈ సందర్భంగా నాలా డిసిల్టింగ్ పనులను అధికారులతో కలిసి పరిశీలించి నాలాలో పేరుకు పోయిన చెత్తను క్లినింగ్ చేయాలని కార్పొరేటర్ ప్రేమ్‌కుమార్ సూచించారు పగిలిపోయిన పైపులను తొలగించి వాటి స్థానంలో కొత్త పైప్‌లను వేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఈ శ్రీకాంత్, జలమండలి మేనేజర్ వేణుగోపాల్‌నాయుడు, వర్క్ ఇన్‌స్పెక్టర్ రజినీకాంత్, నాయకులు బాబు, సత్యనారాయణ, సంపత్‌రావు తదితరులు పాల్గొన్నారు. అనంతరం మే డే సందర్భంగా బిజేఆర్ నగర్ పెయింటర్స్ ఆధ్వర్యంలో కార్పొరేటర్ ప్రేమ్‌కుమార్ జెండా ఆవిష్కరణ చేసారు.
**గౌతమ్‌నగర్ డివిజన్‌లో...** గౌతమ్‌నగర్ డివిజన్ పరిధిలోని ఐఎన్‌నగర్, గౌతమ్‌నగర్ ప్రాంతాల్లో మే డే సందర్భంగా బిఆర్ఎస్ సీనియర్ నాయకులు మేకల రాముాయాదవ్ జెండా ఆవిష్కరణ చేసారు.

## డంపింగ్ యార్డ్ ఎత్తివేయాలంటూ కార్మికనగర్ వాసుల ఆందోళన..

**జవహర్‌నగర్, మే 1, ప్రభాతవార్త:** డంపింగ్ యార్డ్‌ను ఎత్తివేయాలంటూ పరిసర ప్రాంతాల కాలనీవాసులు పెద్ద ఎత్తున ఆందోళన చేపట్టారు. సోమవారం డంపింగ్ యార్డ్ గేటు వద్ద బైఠాయించారు. వీరికి మద్దతుగా బిజెపి, కాంగ్రెస్ పార్టీ నాయకులు రావడంతో పరిస్థితి ఉధృతంగా మారింది. గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షాల కారణంగా డంపింగ్ యార్డ్‌లోని నీరు పరిసర ప్రాంతాలకు చేరడంతో విపరీతమైన దుర్గంధం వెలుదుతోందని ప్రజలు ఆందోళన వ్యక్తం చేశారు. డంపింగ్ యార్డ్ లో వర్షంతో నీరు నిల్చుకోవడంతో ప్రహరీ గోడను కూల్చి మురుగునీటిని పరిసర కాలనీలకు చేరే విధంగా చర్యలు తీసుకోవడంతో మురుగునీయంతో కాలనీలలో ప్రవహిస్తుందని ఆవేద వ్యక్తం చేశారు. గతంలో పలుమార్లు రాంకీ యాజమాన్యానికి విన్నవించిన చర్యలు తీసుకోవడం లేదని ఆరోపించారు. ఇటీవల మంత్రుల పర్యటనలలో డంపింగ్‌యార్డ్‌నుంచి మురుగునీరు, దుర్వాసనరాకుండా చర్యలు తీసుకుంటున్నామని చెప్పిన సంబంధిత యాజమాన్యం మాత్రం నిమ్మకు నిరత్తినట్లుగా వివరిస్తుందని ఆరోపించారు. తమ ప్రాణాలకు ముప్పుగా వాటిల్లే డంపింగ్ యార్డ్‌ను ఇక్కడినుంచి ఎత్తివేయాలని కాలనీలో ప్రజలు పెద్దఎత్తున డిమాండ్ చేశారు. రాంకీ యాజమాన్యానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. జవహర్ నగర్ పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని సర్ది చెప్పే ప్రయత్నం చేశారు. కానీ కాలనీలవాసులు అక్కడనుంచి వెళ్లకపోవడంతో పోలీసులు అడ్డుకున్నారు దీంతో డంపింగ్‌యార్డ్‌వద్ద ఉద్రిక్తత నెలకొంది. పోలీసులు బిజెపి, కాంగ్రెస్ నాయకులను అక్కడ నుంచి బలవంతంగా పోలీస్‌స్టేషన్‌కు తరలించారు.

## నాగోల్‌లో ఘనంగా మేడే ఉత్సవాలు

**ఎల్.బి.నగర్, మే 1 ప్రభాతవార్త :** మోడీని గద్దెదించి, ప్రభుత్వరంగ సంస్థలను చట్టాలను కాపాడుకుంటామని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అందోజు రవీంద్రచారి పేర్కొన్నారు. మే డే సందర్భంగా నాగోల్‌లో జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రైవేటీకరణ పేరుతో పెట్టుబడుదారులకు ఊడిగం చేస్తూ ప్రజల ఆదాయానికి గండి కొట్టి పేదలను మరింత పేదలుగా మారుస్తూ ప్రజల సంపదను దొచేస్తున్నారని ఆరోపించారు. సిపిఐ మేడ్చల్ జిల్లా సమితి సభ్యులు బొడ్డుపల్లి కృష్ణ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో పలువురు నాయకులు పాల్గొన్నారు.

## కళ్యాణలక్ష్మి, షాదీ ముబాకర్ పథకాలు నిరుపేదలకు వరం : ఎమ్మెల్యే బేతి



చెక్కులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే భేతి, కార్పోరేటర్లు పన్నాల, శాంతిశేఖర్

**నాచారం, మే 1 ప్రభాతవార్త :** కళ్యాలక్ష్మి, షాదీ ముభారక్ పథకం పేదలకు వరంలా మారాయని ఉప్పల్ ఎమ్మెల్యే భేతి సుభాష్‌రెడ్డి పేర్కొన్నారు. మల్లాపూర్ డివిజన్‌కు చెందిన 31 లబ్దిదారులకు షాదిముభారక్, కళ్యాణ లక్ష్మి చెక్కులను ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కార్పోరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డితో కలిసి ఎమ్మెల్యే లబ్దిదారులకు అందజేశారు.
**నాచారం డివిజన్‌లో...** షాదీ ముభారక్, కళ్యాణలక్ష్మి 24 మంది లబ్దిదారులకు కార్పోరేటర్ శాంతిసాయిజన్ తో కలిసి ఎమ్మెల్యే లబ్దిదారులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు సాయిజన్ శేఖర్, ఉప్పల్ తహసిల్దార్ గౌతం కుమార్, కార్పోరేటర్లు ప్రభుదాస్, రెవెన్యూ సిబ్బంది, డిప్యూటీ తహసిల్దార్, ఆర్ఐ సుధతో పాటు పలువురు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్‌నగర్లో ఘనంగా మేడే ఉత్సవాలు

**ఎల్.బి.నగర్, మే 1 ప్రభాతవార్త :** ఆర్కేపురండివిజన్ ఎన్టీఆర్‌నగర్ సిఐటియు ఆధ్వర్యంలో కురకాయల మార్కెట్‌వద్ద సిఐటియు జెండాను సీనియర్ నాయకుడు జంగయ్య ఎగురవేశారు. ఈ సందర్భంగా సిఐటియు నాయకులు కట్ట శ్రీనివాస్, యం.గోపినాయక్, జి.మనోహర్‌లు మాట్లాడుతూ కార్మికులకు 8 గంటల పని దినాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. మోదీ పాలనలో గత తొమిది ఏళ్లుగా స్వదేశీ పారిశ్రామికవేత్తల ఆర్థిక ప్రయోజనాల కోసం 29కార్మిక చట్టాలను రద్దు చేసి నాలుగు లేబర్ కోడ్లను తెచ్చారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్మికులపై పనిభారం పెంచేందుకు కేంద్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టిందన్నారు. ఈ కార్యక్రమంలో యం.వీరయ్య, సిహెచ్.వెంకన్న, బి.రాజు, పద్మ, కట్ట శ్రీనివాస్, యం.గోపినాయక్ ఆధ్వర్యంలో 30 మంది మార్కెట్ హమాలీలు మల్లేష్, శ్రీను, రాజు పాల్గొన్నారు.

## శ్రామిక రాజ్యాధికారం సాధిద్దాం

**ఎల్.బి.నగర్, మే 1 ప్రభాతవార్త :** శ్రామిక రాజ్యాధికారం సాధించాలని, ఒక వ్యక్తి మరో వ్యక్తిని దోచే వ్యవస్థ ఇకపై సాగదని వర్కర్స్ పార్ట్ ఆఫ్ ఇండియా తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు రాయబండి పాండురంగం అన్నారు. మేడే సందర్భంగా కొత్తపేట చౌరస్తాలో సోమవారం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మేకల శ్యాంసుందర్ అధ్యక్షత కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆయన జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికుల హక్కులను కాలరాస్తున్న కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలను తీవ్రంగా వ్యతిరేకించారు. ఈ కార్యక్ర మంలో నాయకులు కామేశ్వరరావు, కొయ్యడ వెంకటస్వామి, కాసోజు నర్స మ్మ, సింహాద్రి సోమేశ్వరరావు, పోచప్ప, బండారి వెంకటేష్ యాదవ్‌గౌడ్, పుట్టోజు వెంకట నారాయణ, మునుకుంట్ల మురళి, కొప్పు యాదయ్య, పాండు నాయక్, రాజేశ్వరరావు, వర్రే ఇస్తారి పాల్గొన్నారు.

## సింగరేణి కాలనీలో కుట్టు శిక్షణ కేంద్రం ఏర్పాటు



పారిశుధ్య కార్మికురాలిని సన్మానిస్తున్న కార్పొరేటర్ శ్వేత

**సైదాబాద్, మే 1 ప్రభాతవార్త:** ఐఎస్ సదన్ డివిజన్ సింగరేణి కాలనీ రోడ్డు నెం.14లో అమ్మ ఫౌండేషన్, వనమాల ఫౌండేషన్‌ల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కుట్టు శిక్షణ కేంద్రం, ఉచిత వైద్య శిబిరాన్ని కార్పొరేటర్ జంగం శ్వేత మధుకర్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ రూపాయికే కుట్టు శిక్షణను ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. అనంతరం మేడే ను పురస్కరించుకుని పారిశుధ్య కార్మికులను సన్మానించి వారికి చీరలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అమ్మ ఫౌండేషన్ నాగమళ్ల అనిల్ కుమార్, అరుణ, వనమాల ఫౌండేషన్ అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## పెండింగ్ పనులను వెంటనే పూర్తి చేయాలి : ఎమ్మెల్యే బలాల



గ్రేటర్ అధికారులతో సమావేశాన్ని నిర్వహిస్తున్న ఎమ్మెల్యే బలాల

**మలక్‌పేట, మే 1 ప్రభాతవార్త:** నియోజకవర్గంలో పెండింగ్‌లో ఉన్న పనులను వెంటనే పూర్తి చేయాలని మలక్‌పేట నియోజకవర్గ ఎమ్మెల్యే అహ్మద్ బలాల పేర్కొన్నారు. చార్మినార్ జోనల్ కమిషనర్ స్రామాట్ అశోక్, గ్రేటర్ అధికారులతో ఆయన సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పలు అంశాలగురించి అధికారులతో చర్చించారు. త్వరితగతిన అభివృద్ధి పనులను పూర్తి చేయాలన్నారు. అదే విధంగా నూతన అభివద్ధి పనులు చేపట్టడానికి ప్రణాళికలను రూపొందించాలని అధికారులకు సూచించారు. ప్రజలకు ఎళ్లవేళలా అందుబాటులో ఉండి వారి సంక్షేమానికి కృషి చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో డిసి జయంత్, డిఇ ప్రదీప్‌కుమార్, ఎఇలు మల్లికార్జున్, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## చంపాపేట డివిజన్‌లో ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి మార్నింగ్ వాక్



సమస్యలు తెలుసుకుంటున్న ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి

**సైదాబాద్, మే 1 ప్రభాతవార్త:** మార్నింగ్ వాక్‌లో భాగంగా ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి చంపాపేట డివిజన్‌లోని శుభోదయ కాలనీ, కర్మన్‌ఘాట్ పాత గ్రామంలో అధికారులు, స్థానికులతో కలసి పర్యటించారు. శుభోదయ కాలనీలో చాలా ఏళ్ల కిందట వేసిన యుజిడి వల్ల సమస్యలు తలెత్తుతున్నాయని స్థానికులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా నూతనంగా యుజిడి నిర్మాణం చేపడుతామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. త్రాగునీటి లో ప్రెషర్ సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. కర్మన్‌ఘాట్ పాత గ్రామంలో యుజిడి నిర్మాణం పూర్తయిన తర్వాత నూతన రోడ్ల నిర్మాణం చేపడతామన్నారు. డిఫెన్స్ కాలనీ పార్కులో స్థానికుల కోరిక మేరకు మూత్రశాలలు ఏర్పాటు చేయిస్తామని, ఓపెన్ జిమ్‌లో క్రీడా పరికరాలు ఏర్పాటు చేయిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వాటర్‌వర్క్స్ జిఎం బలరాం రాజు, బిఆర్ఎస్ నాయకులు నల్ల రఘుమారెడ్డి, ఒరుగంటి వెంకటేష్, సుంకోజు కృష్ణమాచారి, ముడుపు రాజిరెడ్డి, శాగ రోజారెడ్డి, ఉమామహేశ్వర్, చీర శ్రీనివాస్, గౌని అనసూయ, లక్ష్మణ్‌గౌడ్, మల్లేష్‌గౌడ్, గోపాల్, తిరుమలేష్, రాజు, గౌర శ్రీనివాస్, లక్ష్మి, రజని, సరోజ తదితరులు పాల్గొన్నారు.

## చినుకు పడితే కునుకు కరువు

### చెరువును తలపిస్తున్న మధురాపురి కాలనీ అరణ్యరోదనగా మారిన స్థానికుల వినతులు



మధురాపురిలో వర్షపు నీటి దృశ్యం

**ఎల్.బి.నగర్, మే 1 ప్రభాతవార్త :** వేసవి ఎండల్లో కురుస్తున్న వర్షాలు ప్రజలను భయాందోళనలకు గురిచేస్తున్నాయి. వారంరోజులుగా కురుస్తున్న వర్షాలు నగరవాసులకు ఇబ్బందికరంగా మారాయి. గడ్డి అన్నారం డివిజన్ మధురాపురి కాలనీలో సోమవారం సాయంత్రం కురిసిన వర్షంతో కాలనీ చెరువుగా మారింది. సుమారు అరగంట పాటు కురిసిన వర్షంతో కాలనీలో ఫీటు లోతు వర్షం నీరు చేరాయి. వర్షాకాలం వచ్చిందంటే దిల్‌సుక్‌నగర్ పరిసర ప్రాంతాలు ముంపునకు గురికావడం విధితమే. గడ్డిఅన్నారం డివిజన్లో వర్షాకాలంలో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. రెండు సంవత్సరాల క్రితం వర్షాకాలంలో కురిసినభారీవర్షాలతో కాలనీలు పూర్తిగా ముంపునకు గురయ్యాయి. వందలాదినివాసాలు ముంపునకు గురవుతున్నప్పటికీ భవిష్యత్తులో ఇబ్బందులు కలగకుండా చేపట్టాల్సిన పనులు అసంపూర్తిగా కొనసాగుతున్నాయని కాలనీవాసులు అధికారుల తీర్పట్ల అసహనం వ్యక్తం చేస్తున్నారు. అధికారులు ఇప్పటికైనా పరిస్థితిని సమీక్షించి వెంటనే అవసరమైన చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

## యుజిడి, వాటర్ పైపులైన్ పనులు : కొత్తకాపు అరుణ

**సైదాబాద్, మే 1 ప్రభాతవార్త:** సైదాబాద్ డివిజన్‌లో అసరవైన చోట నూతన యుజిడి, త్రాగునీటి పైపులైన్ల నిర్మాణం చేపడుతున్నామని కార్పొరేటర్ కొత్త కాపు అరుణరవీందర్‌రెడ్డి అన్నారు. డివిజన్‌లోని ఎస్‌బిహెచ్‌కాలనీలో చేపట్టిన యుజిడి, త్రాగుగునీటి పైపులైన్ పనులను పరిశీలించిన అనంతరం కార్పొరేటర్ మాట్లాడుతూ గతంలో వేసిన యుజిడి, త్రాగునీటి పైపులైన్లు నేటి అవసరాలను తీర్చలేకపోతున్నందువల్ల అవసరమైన చోట నూతన పైపులైన్ల నిర్మాణం చేపడుతున్నామన్నారు. అదే విధంగా ఆదివారం రాత్రి కురిసిన వర్షానికి రోడ్లకు అడ్డంగా పడిపోయిన చెట్ల కొమ్మలను సంబంధిత సిబ్బందిని పిలిపించి కార్పొరేటర్ కొత్తకాపు అరుణ రవీందర్‌రెడ్డి పర్యవేక్షిస్తూ తొలగింప చేశారు. ఎస్‌బిహెచ్ కాలనీ, ఆస్మాన్‌ఘడ్, జయానగర్, తదితర ప్రాంతాల్లో రోడ్లపై పడిపోయిన చెట్ల కొమ్మలను తొలగించారు. ఈ కార్యక్రమంలో శ్రీధర్‌రెడ్డి, కృష్ణ కుమార్, శ్రీపాద్ తదితరులు పాల్గొన్నారు.

## కర్మన్‌ఘాట్‌లో ఘనంగా మే డే వేడుకలు



కార్మిక సంఘం జండాను ఎగుర వేస్తున్న నల్ల రఘుమారెడ్డి

**సైదాబాద్, మే 1 ప్రభాతవార్త:** కర్మన్‌ఘాట్ చౌరస్తాలో మద్దెల నరేష్ ఆధ్వర్యంలో మే డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బిఆర్ఎస్ నాయకులు నల్ల రఘుమారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై కార్మిక సంఘం జండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రఘుమారెడ్డి మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వం కార్మికుల సంక్షేమానికి కృషి చేస్తుందన్నారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్మిక సంఘాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కార్మికుల సేవలు గుర్తించాలి: రామ్‌రెడ్డి

**ఎల్.బి.నగర్, మే 1 ప్రభాతవార్త :** రక్తాన్ని చెమటగా చేసి అహర్నిశలు శ్రమ పడుతున్న కార్మికుల సేవలను ప్రభుత్వాలు గుర్తించాలని కాంగ్రెస్ పార్టీ ఎల్బీనగర్ ఇంచార్జ్ మల్‌రెడ్డి రామ్‌రెడ్డి పేర్కొన్నారు. కార్మిక దినోత్సవం సందర్భంగా రామ్‌రెడ్డి ఆధ్వర్యంలో జిహెచ్ఎంసి పారిశుధ్య కార్మికులకు, ఆటో డ్రైవర్లకు, ఆర్టీసీ కార్మికులకు, చీరలు పంపిణీ చేసి వారిని శాలువాలతో సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రక్తాన్ని చమటగా మార్చి ప్రగతిలో భాగమైన శ్రామికులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు లింగాల కిషోర్, సురేందర్‌రెడ్డి, మల్లారం శ్రీను, నరసింహ యాదవ్, శ్రీపాల్‌రెడ్డి, గుర్రం శీనురెడ్డి, సదాశివుడు, మతిన్, రమేష్‌నాయక్, పన్యాల జైపాల్‌రెడ్డి, యాదగిరి, నారాయణ, కిరణ్, బంటి, యాదమ్మ, మాధవి, అనిత, శరత్‌రెడ్డి, సౌమ్యరెడ్డి, శివ, అరుణ్, భాను పాల్గొన్నారు.

## కార్మికులకు ఇన్సూరెన్స్ కార్డుల పంపిణీ

**ఎల్.బి.నగర్, మే 1 ప్రభాతవార్త :** ప్రపంచ కార్మిక దినోత్సవం సందర్భంగా వికాస్‌నగర్‌గాంధీ విగ్రహం దగ్గర చైతన్యపురి డివిజన్ బిఆర్ఎస్ కార్మిక విభాగం అధ్యక్షులు జలంధర్ ఆధ్వర్యంలో జెండావిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు భవన నిర్మాణ కార్మికులకు ఇన్సూరెన్స్ కార్డులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు నర్సి రెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, రాపోలు సుధాకర్, శరత్‌చంద్ర, మహిళా వర్కింగ్ ప్రెసిడెంట్ జయశ్రీ, పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ నరేష్, కిషన్, సంతోష్ యాదవ్, శ్రీనివాస్‌యాదవ్, అంజయ్య, అనిల్, వెంకన్న, శేఖర్, పులి కిరణ్, శేఖర్, వీరబాబు, లక్ష్మణ్, శంకర్, సుధాకర్, అరవింద్, నరేష్, రవి, శేఖర్, నాగరాజు, సోమయ్య తదితరులు పాల్గొన్నారు.

## బడంగ్‌పేట్, మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్లలో ఘనంగా మే డే వేడుకలు



కార్మికులను సన్మానించిన పారిజాత, ఇబ్రాం శేఖర్, ప్రభాకర్‌రెడ్డి

**సరూర్‌నగర్, మే 1 ప్రభాతవార్త:** బడంగ్‌పేట్, మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్లలో సోమవారం మే డేను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బాలాపూర్‌లోని కేంద్ర రక్షణ పరిశోధన సంస్థ ఎఆర్‌సిఐ గేట్ ఎదుట ఏఐటియుసి ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరైన టిపిసిసి కార్యదర్శి యెల్మేటి అమరేందర్‌రెడ్డి కార్మిక జెండాను ఆవిష్కరించి కార్మికులకు మేడే శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో ఏఐటియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చంద్రయ్య, నాయకులు ఎర్ర జైహింద్, గడ్డం అశోక్, తిమ్మని సుధాకర్, ఎర్ర అంజయ్య, బిక్షపతి, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.
**గోపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో...** మే డే సందర్భంగా బాలాపూర్ చౌరస్తాలో మీర్‌పేట్ కార్పొరేషన్ కాంగ్రెస్ అధ్యక్షుడు సామిడి గోపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో కార్మికులకు అన్నదానం చేశారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన మహేశ్వరం నియోజకవర్గ సీనియర్ కాంగ్రెస్ నాయకుడు దేప భాస్కర్‌రెడ్డి కార్మిక జెండాను ఆవిష్కరించి అన్నదానం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నల్లంకి ధన్‌రాజ్‌గౌడ్, బండి మధు, లేబర్ అడ్డ అధ్యక్షుడు పన్నాల సురేష్, లంబాడి స్వామి, గట్టు వీరయ్య, చేగూరి జగన్ తదితరులు పాల్గొన్నారు.
**కుర్మల్‌గూడలో...** మేడే సందర్భంగా మార్క్సిస్ట్ కమ్యూనిస్టు పార్టీ ఆఫ్ ఇండియా (యునైటెడ్) రంగారెడ్డి జిల్లా కార్యదర్శి బొద్రమోని పురుషోత్తం ఆధ్వర్యంలో కుర్మల్‌గూడలో కామ్రేడ్లు, కార్మికులతో జెండా ఎగుర వేసిన అనంతరం ఇందిరానగర్ మీదుగా మల్లాపూర్ వరకు ర్యాలీని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎఐసిటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్.యూనీస్, అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి బి.సుజాత, సంధ్యారాణి, జగదాంబ, మీనాలతో పాటు పలువురు పాల్గొన్నారు.
**బాలాపూర్‌లో...** మేడే సందర్భంగా మహేశ్వరం నియోజకవర్గంలోని బాలాపూర్‌గ్రామంలో కార్మికులకు సన్మానం నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులుగా హాజరైన బడంగ్‌పేట్ కార్పొరేషన్ మేయర్, టిపిసిసి ప్రధాన కార్యదర్శి చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి, డిప్యూటీ మేయర్, బిఎస్‌పి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఇబ్రాం శేఖర్, బడంగ్‌పేట్ కార్పొరేషన్ కాంగ్రెస్ ఫ్లోర్ లీడర్ వంగేటి ప్రభాకర్‌రెడ్డి, సీనియర్ నాయకుడు ఎర్ర జైహింద్, కార్పొరేటర్ బండారి మనోహర్, కో-ఆప్షన్ సభ్యుడు గుండోజు రఘునందనాచారి కార్మికులను శాలువాలతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.

## తుర్కయాంజాల్ మున్సిపాలిటీలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన : చైర్‌పర్సన్ అనురాధ



అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న చైర్‌పర్సన్ అనురాధ, ఐలయ్య

**తుర్కయంజాల్, మే 1 ప్రభాతవార్త :** తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధిలోని ప్రతికాలనీ అభివృద్ధికి తనవంతు సహకారం అందిస్తానని మున్సిపాలిటీ చైర్‌పర్సన్ మల్‌రెడ్డి అనురాధ రాంరెడ్డి పేర్కొన్నారు. సోమవారం తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధి కమ్మగూడ 22వ వార్డు ఇందిరమ్మ కాలనీలో రూ.40 లక్షలు, నవభారత్ కాలనీలో 15 లక్షలతో వేసిన సీసీ రోడ్డు పనులకు కౌన్సిలర్ కోశికె ఐలయ్యతో కలిసి ఆమె ప్రారంభించారు. అదేవిధంగా రాజ్ రంజిత్ కాలనీలో రూ.11లక్షలతో బీటి రోడ్డు పనులకు శంకుస్థాపన చేసారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి కాలనీ అభివృద్ధికి తనవంతు సహకారం అందిస్తానని అన్నారు. ఇందులో భాగంగానే నవ భారత్ కాలనీలోలో రెండు పార్కుల అభివృద్ధికి రూ.35లక్షలు కేటాయిస్తున్నట్లు తెలిపారు. దీంతో పాటు ఇందిరమ్మకాలనీ కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి రూ.5లక్షలు కేటాయించినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఇందిరమ్మకాలనీ అధ్యక్షులు హన్మంత్‌గౌడ్, అజయ్ గౌడ్, సంఘ సభ్యులు, నవ భారత్ కాలనీ అధ్యక్షులు శ్రీనివాస్‌రెడ్డి, అసోసియేషన్ సభ్యులు, రాజ్‌రంజిత్‌కాలనీ అధ్యక్షులు ఆంజనేయులు, శ్రీశైలం యాదవ్, సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ శివరామ క్షేత్రం నూతన కార్యవర్గ ఎన్నిక

**సైదాబాద్, మే 1 ప్రభాతవార్త:** లింగోజిగూడ డివిజన్ జానకి ఎన్‌క్లేవ్ లోని శ్రీ శివరామ క్షేత్రం నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఛైర్మన్‌గా మనుసాని శ్రీనివాసులు, వైస్‌ఛైర్మన్‌గా ఎం.రాంరెడ్డి, కార్యదర్శిగా జూలూరి ఈశ్వరయ్య, కార్యనిర్వాహక కార్యదర్శులుగా కె. నర్సింహా స్వామి, బి.జనార్ధన్, కోశాధికారిగా కె.వెంకటయ్య, సలహాదారులుగా బి.జీవన్, ఎస్.చంద్రశేఖర్‌లు ఎన్నికయ్యారు. నూతన కార్యవర్గం మూడు సంవత్సరాలు పదవిలో కొనసాగుతారు. కార్యక్రమంలో కె.వెంకటయ్య, మల్లికార్జున్, కిషన్, శ్రీనివాసులు, వాయు నందన్, లక్ష్మారెడ్డి, శ్రీనివాస్ యాదవ్, సుదర్శన్‌రెడ్డి, అంజయ్య, దామోదర్‌రెడ్డి, ఎ.శ్రీనివాస్, పూజారి సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## బిసి కుల సంఘాల ఐక్య వేదిక ప్రధాన కార్యదర్శిగా బాల్‌రాజ్

**ఎల్.బి.నగర్, మే 1 ప్రభాతవార్త :** బిసి కుల సంఘాల ఐక్యవేదిక రంగారెడ్డి జిల్లా ప్రధానకార్యదర్శిగా బాల్‌రాజ్ నియామకమయ్యారు. నగరంలో జరిగిన బీసీ కుల ఐక్యవేదిక రాష్ట్ర కార్యవర్గ 2వ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర అధ్యక్షులు కాటం నర్సింహయాదవ్, తుర్క నర్సింహ, దొమ్మాట వెంకటేశ్వర్లు, వడగోని అంజయ్యల సలహాలు సూచనలతో ముందుకు వెళ్తామన్నారు.

## అధికారులు అప్రమత్తంగా ఉండాలి : భాగ్యలక్ష్మి



డిఆర్ఎఫ్ సిబ్బందిచే చెట్ల కొమ్మలను తొలగింపజేస్తున్న కార్పొరేటర్ భాగ్యలక్ష్మి

**మలక్‌పేట, మే 1 ప్రభాతవార్త:** ఆదివారం రాత్రి కురిసిన భారీ వర్షాల నేపథ్యంలో సోమవారం ఉదయం మూసారాంబాగ్ డివిజన్ కార్పొరేటర్ బొక్క భాగ్యలక్ష్మి డివిజన్‌లో విస్తృతంగా పర్యటించారు. డివిజన్‌లోని శాలివాహన నగర్ పార్కు సమీపంలో చెట్టు విరిగి రాకపోకలకు ఇబ్బందికరంగా మారడంతో వెంటనే కార్పొరేటర్ భాగ్యలక్ష్మి డిఆర్ఎఫ్ సిబ్బందికి తెలియజేసి వారి రప్పించి వారిచే చెట్ల కొమ్మలను తొలగింపజేసారు. అదే విధంగా మూసారాంబాగ్ పెద్ద బజార్‌లో కొనసాగుతున్న నాలా బాక్స్ డ్రైన్ పనుల వద్ద ఏర్పాటు చేసిన కట్టెల ఫెన్సింగ్, సామాగ్రి రాత్రి కురిసిన భారీ వర్షానికి పూర్తిగా కొట్టు కుపోవడంతో ఆమె నాలా బాక్స్ డ్రైన్ పనులు కొనసాగుతున్న ప్రాంతాన్ని సందర్శించి పరిశీలించారు. పనులు పూర్తి అయ్యేంతవరకు గట్టి ఫెన్సింగ్‌ను ఏర్పాటు చేయాలని గ్రేటర్ అధికారులకు ఆదేశించారు. కొద్ది రోజుల క్రితం సికింద్రాబాద్‌లో 11 సంవత్సరాల వయస్సు గల మౌనిక సంఘటన పునరా వృత్తం కాకుండా అధికారులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. గ్రేటర్ అధికారులు ఇప్పటికైన మేల్కొని నాలాలను పునరుద్దరించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆంజనేయులు, సతీష్, ముజీబ్, రామకృష్ణ, శివ, సురేందర్ తదితరులు పాల్గొన్నారు.